Regd. No H. 18

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 24-4-70

AWAIT
OPENING
★★★
Bombay Dyeing
Mills Show Room
AT NELLORE

ప్రజాశక్తి

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపుటి 42 – సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి – సంచిక 16

26-4-70 ఆదివారంనుండి
ఉదయం ఆటతో ప్రారంభం
నెల్లూరు
శ్రీ లీలామహల్‌లో
INLIKE FLINT
JAMES COBURN
సెన్సార్ చిత్రము

రాజకీయంగా కోల్పోయిన ప్రతిష్ఠను మరోవిధంగా పొందిన ముఖ్యమంత్రి

(మా హైదరాబాదు విలేఖరి)

బ్రహ్మానందరెడ్డిగారు రాజ్యసభ ఎన్నిక ల తతంగం కారణంగా రాజకీయంగా కోల్పోయిన ప్రతిష్ఠను, క్రితంవారం మరో విధంగా తిరిగి పొందిమరున్నారని చెప్పవచ్చును.

గోదావరి బారేజికి శంఖుస్థాపనచేశారు. ఒక శతాబ్దంనుంచి నానుతున్న వంశధార ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారు.

వీటన్నింటికీ మించి అకాశవాణి ముఖాత్తుగా పలికినట్టుగా, ప్రధానమంత్రి ముందు హెచ్చరికలంటూ లేకుండా విశాఖ పట్టణంతోనూ, సేలంలోనూ హాస్పిటల్‌లోను మొత్తం మూడు కొత్త ఉక్కుకర్మాగారాలను నెలకొల్పుతామని ప్రకటించారు.

వంశధారకు చేసిన బంగారు చేతితోనే పోలీసులకుకూడా ఒకటో రెండో పడకేయగూడదా?

1966 లో ముఖ్యమంత్రి ఆశీర్వచనా లతో విశాఖ ఉక్కు కర్మాగారం కోసమని సర్కార్ జిల్లాల్లో జరిగిన అలజడి, అందో ళన అందరికీ తెలిసినదే. అనాడే విశాఖలో కర్మాగారం స్థాపన జరుగుతుందని కాష్ట్ర ప్రభుత్వం ఆశించింది. చివరి సమయంలో కేంద్రం నిర్ణయం ప్రకటన వాయిదావడింది. ఇందుకు అప్పుడు కేంద్రంలో మంత్రులుగా వుండి, బ్రహ్మానందరెడ్డిగారికి వ్యతిరేకంగా వున్న సిలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య బృందమే కారణమని అనాడు చెప్పారు.

వీటన్నిటి అనంతరం ఆ అందోళనలో విద్యార్థులు చాలామంది పాల్గొన్నారు. కొందరు ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది జైళ్ళలో మగ్గుతున్నారు.

ఇంత జరిగిన తరువాత ఇంత కాలం తరువాత ఇప్పుడు ప్రధాన మంత్రి ప్రక టన వచ్చింది. ప్రజలు హర్షిస్తున్నారన డంలో సందేహంలేదు. ఈనాటికైనా విశాఖ ఉక్కు కర్మాగారం సాధ్యమవుతున్నందుకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి సాధించిన విజయంగానే ప్రజలు భావిస్తున్నారు. అదినిజంకాదా.

రాజకీయంగా ముఖ్యమంత్రి ప్రతిష్ఠ ఇనుమడించింది.

ఇంతవరకు బాగానేవుంది. కాని ముఖ్య మంత్రి శంకుస్థాపనచేసిన గోదావరి బారేజీ, వంశధార ప్రాజెక్టులు, ఉక్కు కర్మాగారం ఏనాటికి సాధ్యమవుతాయో చూడవలసివుంది. ఫై రెండు ప్రాజెక్టులకు కూడా ఇప్పటి అంచనాలప్రకారం దాదాపు రూ. 60 కోట్లు కావలసివుంటాయి. మన రాష్ట్ర నాల్గవ ప్రణాళిక, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితినిచూస్తే, అదనపు ఖర్చుకు తగిన నిధులు అనుకున్న ప్రకారం నిర్మాణం పూర్తిచేయడానికి కావలసినంతగా లభ్యమవుతాయని భావించడం కష్టం. వంశధారను నాల్గవ ప్రణాళికలో చేర్చుతామని చెబుతున్నారు. ఐనాప్రణాళికసైతేనిస్పందిగా వున్నప్పుడు, ఎంత మొత్తం యీ పథకానికి కేటాయించగలుగుతారనేది మీమాంసగానే వుంటుంది.

ఇంకేకాదు, ఇంకా చాలామంది ప్రాజెక్టు వుంది. కృష్ణా గోదావరి జిల్లాల్లో వరదల నివారణకై మిత్రశతబ్దిసహకార్యంలో నిర్మించిన కాలవల పథకాన్ని అమలుచేయవలసివుంది. నాగార్జునసాగరం ఇంకా పూర్తికావలసివుంది. శ్రీశైలం ఎంత కావాలో ఇంకా ఐదారుసంవత్సరాలైతేగాని పూర్తిగాదు. పోలవరం ప్రాజెక్టు స్థితి అలాగే వుంది.

ప్రాజెక్టు మొదలుపెట్టినప్పుడు, అంచనాకి పూర్తి అయేసరికి జరిగిన ఖర్చు ఎలా కప్పుడు రెండింతలు అవుతున్నది. నాగార్జునసాగరానికి అసలు అంచనా 90 కోట్లు. కాని ఇప్పటికే రూ. 150 కోట్లు ఖర్చు అయింది. మరో రూ. 40 కోట్లు ప్రథమదశ ప్రకారం కాలవలను పూర్తి చేయడానికే కావలసి వున్నాయి. ఇలా ఖర్చు పెరిగిపోవడానికి ప్రథమ కారణం నిర్మాణంలో జరుగుతున్న బాగు– ఈ బాగుకు కారణం, అవసరమైనంత నిధులు యేటా లభ్యంకాకపోవడం.

ఒక ప్రాజెక్టును పూర్తిచేసి మరొకటి తలపెడితే, ప్రతి ప్రాజెక్టుపైన జరిగే ఖర్చు తక్కువగా వుండడమేకాక, త్వరలో పని ముగిసి ఫలితం అనుభవంలోకి రావచ్చును. అలాకాక ఒకేసారి పెక్కు ప్రాజెక్టులనుచేబట్టితే, అన్నింటిపైనా ఖర్చు పెరిగిపోతుంది. పూర్తి కావడంలో అలస్యం విపరీతంగా జరుగుతుంది.

ప్రభుత్వం ఇలా పెక్కు భారీ ప్రాజెక్టులను తలపెట్టడానికి, దేశాభ్యున్నతిని ధైర్యంతో సాధించాలనే కృతనిశ్చయం కంటే, స్థానికమైన వత్తిళ్ళకు లొంగిపోవడం ప్రధాన కారణం. ఇందులో స్థానిక నాయకులందరు భాగస్వాములే. మన రాష్ట్ర అర్థికాభ్యున్నతి మందగించిగా ఎదగడానికి ప్రధాన కారణంకూడా ఇదే. గతంనుంచి పాఠాలనేర్చుకోవడం మనకు అలవాటులేదు. ——

★★ రక్తికట్టని నాటకం! ★★

మేగోరె బోర్డు తిప్పినట్లేనా?

ఏకాకిగాపోయి విలువేమిటని ప్రశ్న

దశరథరామరెడ్డిగారు తాను మారేప్రశ్నేలేదన్నారట - వెంకురెడ్డిగారు మార్పుకు తీవ్ర వ్యతిరేకి

జిల్లారాజకీయాల్లో దీని పరిణామాలు?

బుద్ధి ఒకవిధంగా ఆలోచిస్తుంటే మనిషి ఇంకోరకంగా చూశాడు. మనసులో గట్టిగా ఒక అభిప్రాయం పడితే మనిషి దానికి విన్నంగా వ్యవహరించలేడు. అవిధంగా వ్యవహరించాలనుకోవడము, వ్యవహరిస్తా డని అనుకోవడము అత్మవంచన, పర పాటు. నిండుకొవ్ జిల్లాకాంగ్రెస్ అధ్య క్షుడు శ్రీ మేనగూరు గోపాలకృష్ణారెడ్డి విషయమంతే. గోపాలకృష్ణారెడ్డికి మార్పు అనేది మనసులో పడింది; మెత్తబడినాడు; మాటయిచ్చాడు. నెల్లూరుకువచ్చి వెనుక మంటలాడాడు; జిల్లాకాంగ్రెస్ కార్యవర్గ సమావేశమన్నాడు; గ్రూపు మీటింగు అన్నాడు. అవేవీ అయనకు సహాయకారులు కాలేదు; రక్షణకు రాలేదు; పైగా వ్యతిరేక మైనాయి; అఖరుకు అదంతా రక్తికట్టని నాటకమే అయింది. గోపాలకృష్ణారెడ్డి అనుకొన్నదొకటి, అయింది ఇంకొకటి! పూర్తిగా అశాభంగం పొందాడు, హతాశు డైనాడు, డోలాందోళిత మనస్సులో వీరా కిగా బయటకు నవచినట్టున్నాడు!

గోపాలకృష్ణారెడ్డి మారిపోయాడని ఇంకా అధికారికంగా చెప్పలేము. పరిస్థితు లనుబట్టి మారాడని భావించవలసిందే. భూహకుమాత్రం అధారాలు లేకుండా పోలేదు. దీనికంతా ఒకవిధంగా కథా నాయకుడైన మంత్రి శ్రీ అనం సంజీవరెడ్డి 22 తేది సాయంత్రం ఈ పరిశీలకునితో అన్నాడు– గోపాలకృష్ణారెడ్డి ముఖ్య మంత్రితో చేరిపోయినట్లు శుక్రవారం మీపత్రి కకు స్టేట్‌మెంటు వస్తుంది– అని. మారా లనే నిర్ణయానికి గోపాలకృష్ణారెడ్డి ఎప్పుడో వచ్చాడనుకూడా శ్రీ సంజీవరెడ్డి అన్నాడు. ఇక గోపాలకృష్ణారెడ్డి 23 తేది బయంతా సంజీవరెడ్డిగారితోనే ముఖ్యమంత్రి దర్శ నార్థం శ్రీశైలం బయలుదేరిపోయాడు. ఈ రెండుకారణాలవల్ల ఒక రాజకీయవాది వ్యాఖ్యానించినట్లు–గోపాలకృష్ణారెడ్డి బోర్డు తిప్పింది నిజమేనని, పాతబోర్డును తిని పారేసి, కొత్తబోర్డుకోసం ముఖ్యమంత్రి వద్దకు పోయింది వాస్తవమేనని నమ్మ వలసివస్తున్నది.

గోపాలకృష్ణారెడ్డిగారిలో ఇంత తో ఇంత తల్లడించిందు మార్పు కు కారణాలేవో మేమూహించలేకున్నాము. గోపాలకృష్ణా రెడ్డిగారు చెప్పే కారణాలుమాత్రం కార ణాలుకాదు. జిల్లాలో సింహశేట్ విధానము నాటికి నేటికి వీరవాత్రం బలం తగ్గలేదు; ఒక్కరూ అందులోనుండి పోలేదు; తాను తప్ప ఇంకెవ్వరూ పోదలచలేదు. అనాటి వాతావరణానికి, ఈనాటి వాతావరణానికి ఎందులోను మార్పులేదు. –గోపాలకృష్ణా రెడ్డిలోవచ్చిన మానసికమైన మార్పుతప్ప! తనలోవచ్చిన మార్పు సహేతుకమైనది అని సమర్థించుకొనుటకు గోపాలకృష్ణా రెడ్డి కారణాలు మనసులోనుండి వెలువడుతున్నాయి. ముఖ్యమంత్రి పిలిచాడు; అశీర్వదించాడు; మేగోరెకు మెరమెరమన్నది. అంతేకాకుండా అయనకు ముఖ్యులైన కె.వి. నారాయణ రెడ్డి, అనసూయమ్మ వగైరాలనుండి ఒత్తిడి ఎక్కువైంది. ఇంటలో బ్రహ్మానంద రెడ్డిని ఐర్రగ్‌చేసి, రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలన్నవారు ఒకరైతే; గుట్టుగా వుండిన మేగోరె వగైరాలను స్వయంగా సిలం సంజీవరెడ్డిగారివద్దకు అనంతపుర నికి తీసుకపోయి అప్పజెప్పినవారు ఇంకా కరు. కాము బ్రహ్మానందరెడ్డికి అనుకూ లంగా మారిపోయి, గోపాలకృష్ణారెడ్డిని మార్చడం బాగుంటుందని భావించి ఒత్తిడి తెచ్చారో వీమో తెలియను. ఏమగార, మన మంత్రి అనం సంజీవరెడ్డి పట్టినపట్టు వదల లేదు; గోపాలకృష్ణారెడ్డి మతం మార్చుకునే దాకా విరమించలేదు. ఇదీకార స్థానిక రాజకీయాల్లో మేగోరెను ఏకాకిని చేసి

గోపాలకృష్ణారెడ్డి చర్యను హర్షించలేకపోయినా ఈ రాజనీతిని, కార్య చతురతనుమాత్రం అభినందించితీరుతాం!

ణం మరోరకమున్నది. మేగోరెయిని ఆకా ణం ఒకరంగా నే వినవేసినవుంటుందని మాపూహ. ఏమన్నేకాక, గోపాలయ్య స్వరాజ్యాన్ని స్థాపించిన ఒక రాజకీయవాది అన్నాడు– గోపాలకృష్ణారెడ్డి ప్రతి పక్షంలో వుంటేనేమి; అది అయినా స్వాతంత్ర్యానికి విరుద్ధం –అని అన్నాము. అదికూడా —కాలమే నిర్ణయిస్తుంది

శ్రీ రాజ్ యాత్రా ట్రావెల్స్‌వారి
సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర

మా స్పెషల్ బస్సులో 12 రాష్ట్రాలు 45 రోజులు తెలుగుదేశం ప్రయాణ బోజనముతో రూ. 425 లు. పూరీ, కలకత్తా, గయ, కాశీ, అలహాబాదు, లక్నో, అయోధ్య, హరిద్వార్, ఋషికేష్, బదరీనాథ్, అమృతసర్, వాఘా బోర్డర్, ఢిల్లీ, ఆగ్రా, మధుర, ద్వారకా, అజంతా, ఎల్లోరా, బొంబాయి, మంత్రాలయం, గోకర్ణం, హంపీ, తిరుపతి మొదలగు పుణ్యక్షేత్రములు.

కొన్నికారణములవలన తేది మార్పుచేసి 10-5-70 తేది ఆదివారం సాయంత్రం చిన్నబజారునుండి బస్సులు బయలుదేరును, కొద్ది సీట్లుమాత్రమే వున్నవి.

— వివరములకు —

కె. పెరిస్వామి,
నెం. 12/510 కారడావిధి, చిన్నబజారు,
నెల్లూరు.

జిల్లా అమ్మకపు

★ ★ ★

అన్ని వసతులు గలిగిన నెల్లూరు లీలామహల్ పక్కన 17/488 యిల్లు కాస్త్రలం విక్రయము చేయబడును

శ్రీ. సూర్యభగవానులు

హెచ్చరిక

17-4-70 జిల్లాపత్రికలో బహిరంగ ప్రకటన అని ఒంగోలుజిల్లా కందుకూరుతాలూకా గుడ్లూరు కావూరుస్తురాలు గొల్లకొండయ్య భార్య సుబాలక్ష్మమ్మ అనుఆమె తన మైనరు కొమారుడుగు I గొల్ల శింగయ్య, 2 గొల్ల యానాదయ్య అనువారలకు అవేగ్రామ కావూరస్తురాలు గొల్ల యర్రయ్య వురపు సుబ్బయ్యభార్య కోటమ్మ అనుఆమె తనకు వుండుకున్న స్థిరచరాస్తులను పైచెప్పిన గొల్ల సింగయ్య గొల్ల యానాదయ్యగారలకు 14-1-67తేదిగల తనపిలునామా వ్యకారం సంక్రమింప చేసినట్లున్నా తర్వాత ఇదివల 4 మాస ములక్రింద కోటమ్మ చనిపోయినట్లున్నా అందువలన పైచెప్పిన 14-1-67 తేదిగల పిలునామా అమలులోకి వచ్చినట్లున్నా ప్రకటించియున్నది. అందునుగురించి ఈ హెచ్చరికద్వారా యావన్మందికి తెలియ జేయదమేమనగా:- గొల్లకొండయ్య భార్య మహాలక్ష్మమ్మ ప్రకటించినట్లుగా గొల్ల కోటమ్మ 14-1-67 తేదిగల పిలుచాహాను గొల్ల శింగయ్య, గొల్ల యానాదయ్య అనువారలకు వ్రాసి ఇచ్చినది సర్వఅబద్ధమనిన్ని అట్టి పిలునామా వుండిన అది కేవలము కల్పితమైనదినిన్ని, పోర్జరి పత్రముగా వుండవలసినదేగానిన్ని గొల్ల కోటమ్మ సంబద్ధితోగాని సొంత తెలివితేటలోగాని వ్రాసియిచ్చినదికాదను యిందుమూలముగా ప్రకటించడమైనది. గనుక ఎవరైనను అట్టి 14-1-67 దినిస్టరుకాని పోర్జరి అయిన పిలునామాను వురస్కరించుకొని వైరనువర్తిన గొల్ల కొండయ్య భార్య మహాలక్ష్మమ్మతోగాని ఆమె కుమారులు మైనర్లు శింగయ్య, యానాదయ్య వార్తతరపున లేటు గొల్ల కోటమ్మ యొక్క ఎస్టేటును గురించి యివరైనా యే విధమైన లావాదేవీలు జరిపినకాని అట్టి ఆస్టేటును గురించి మాక్కు ఒను విధ్వరుకొంటూ దస్తావేజులు సృష్టించుకొన్నను అట్టివి యీ దిగువ కనుపర్చిన అడ్రసు దారుడైవలేటి గొల్ల కోటమ్మ యొక్క చట్టబుహారుడైన గొల్ల సుబ్బారావున్నా కుమారైనను మాకెటి కోటమ్మ సుబ్బా వున్నా ఎద్దగించవలసిన్ని యిందుమూల ముగా వెల్లడించబడమైనది.

-గొల్ల కుశ్చారావు,
-మాకేటి కోటమ్మ.

గుంటూరు డి॥ ము॥ కోర్టులో

O. P. 11/70

యస్. మహాలక్ష్మి -పిటిషనరు
ఎస్. శ్రీనివాసనవగైరాలు -రెస్పాండెంట్లు

పిటిషనరు తరపున ప్రకటన

ఈనెంబరులో పిటిషనరు చనిపోయిన తన కుమారుడు యస్. సరసింహ్వాకాలాకు సొమ్ము తను తీసుకొనుటకుగాను తనపేర సర్టిఫికేటు యిప్పించవలసి పిటిషను దాఖలుచేయగా 5-3-70 తేదికి దాయిదా వేసినారుగనుక ఎవరికైనా యేమైనా అభ్యంతరములున్నచెడల వాయిదా రోజు కోర్టులో హాజరై తెల్పుకోవలెను. లేనిచో అట్టివారి వరోక్షమందు తీర్పునించ బడునని ప్రకటించబడినది.

యం. సి. సుబ్బారెడ్డి,
అడ్వకేటు

జిల్లాపత్రిక

శ్రీ సాధారణ చైత్ర బహుళ తదియ 24-4-70

సోమశిల సంగతి?

తరతరాలుగా శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ రంగానికి వరప్రదాయినిగా వుంటూ వస్తున్న వంశధార ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు ముఖ్యమంత్రి. అంతకుముందు గోదావరి బేసిన్‌లో వున్న ప్రాజెక్టులకు వునాదిరాయి వేశారు. ఇది రెండూ ప్రతి అంధ్రుడూ సంతోషించ దగిన అభివృద్ధి కార్యక్రమాలు. ఈ వునాదిరాళ్లు సమాధి రాళ్లు కాకుండావుంటే, బ్రహ్మానందరెడ్డి గారిపేరు చిరస్థాయిగా వుంటుంది.

ఈ పెద్ద ప్రాజెక్టులకు శంకుస్థాపన జరిగిందంటే, నెల్లూరు జిల్లావాసులకు సోమశిల జ్ఞాపకానికొస్తుంది. వంశధారవలె సోమశిలదీ అనాధ బతుకే. అర్ధశతాబ్దం నుండి ప్రస్తావనలోవున్న ప్రాజెక్టు ఇది. దాదాపు రెండు దశాబ్దాలనుండి నిరంతరం అందోళన సాగుతున్న ప్రాజెక్టు ఇది. ఎన్ని దశాబ్దాలు గడచినా అతీగతి లేని ప్రాజెక్టు ఇది. వంశధారకు శంకుస్థాపన జరిగి, నాల్గవ ప్రణాళిక ప్రారంభంకావొస్తున్న యీ సమయంలో మా సోమశిల సంగతేమిటి అని నెల్లూరు వాసులు ప్రశ్నించడం సహజమే.

గోదావరి అనకట్ట నిర్మించి వంద సంవత్సరాలై పోయిందని బెరాజ్ కడుతున్నారు. కృష్ణ అనకట్ట దెబ్బతింటే, దానికీ బెరాజ్ కట్టారు. గుంటూరు, కృష్ణ జిల్లాలకు; తెలంగాణా ప్రాంతానికి వుపయోగకరంగా 200 కోట్ల రూపాయల ఖర్చుతో నాగార్జునసాగర్ నిర్మించారు. పెన్నానదిమీద కడప, అనంతపురం జిల్లాలకు లాభదాయకంగా ప్రాజెక్టులు కట్టారు. కాని ఇరిగేషన్ విషయంలో నెల్లూరుకు వీడించేశారు? నాగార్జునసాగర్ వస్తుందని నోరుపారిందారు. కాని ఇప్పుడది సరసారావుపేట దాటి క్రిందికి రావడం ఎప్పుడోనని విస్తున్నది; వచ్చినా నెల్లూరుజిల్లాకు వస్తుందనే నమ్మకం లేని మంత్రకూడా లేదు. కావలికాల్వఅన్నారు; అవునాది రాయి, సమాధిరాయే అయింది. కనుపూరుకాల్వ ప్రారంభించారు. పని జరుగుతున్నట్లేవుంది, కాని దీనికి నిధులు కేటాయించబడుతున్న తీరు చూస్తే, ఇది ఇంకో పదేళ్ళకైనా పూర్తి అవుతుందో లేదో చెప్పలేము. అంటే ఆంధ్రప్రదేశ్ వచ్చినతర్వాత నెల్లూరు రైతాంగానికి కించిత్ సహాయంకూడా జరగలేదంటే, నిష్ఠుర మైన నిజమే అవుతుంది.

అభివృద్ధిచన్నుచెల్లిస్తే సోమశిల ప్రాజెక్టును ప్రారంభిస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానంచేశారు. దానికి రైతులు సిద్ధపడినారు. మెట్టకాలాకాలకుకూడా నీటిని సరఫరా చేయగలిగిన పెద్దదిగా సోమశిల ప్రాజెక్టు వుండాలని మెట్టకాలాకా ప్రజలు అందోళనచేస్తున్నా, పీటోబదలి ప్రారంభించడం జరిగితే తర్వాత మాయమోసకోవచ్చునుకుంటే, దానికీ గతి పనపడలేదు. గత జూలైనే ప్రధాని శంకుస్థాపన చేస్తారన్నారు. వీరు ఇంజనీరుగారొచ్చి ఆ ప్రదేశాన్నంతా మాపి పోయారు. శంకుస్థాపన చిన్నంగా సైలాగా నిర్మించబడగలదన్నారు; నిర్మాణానికూడా అంటున్నారు. మళ్లీ సంవత్సరం లేదు. ప్రస్తావనలోనైనావుందో, పైళ్ళ అడుగున పడిపోయిందోకూడా తెలియదు. దీనివిషయం పట్టించుకునే స్థితిలో జిల్లాలోని రాజకీయ వాదులు లేరు. రాజకీయ తంత్రాలు ప్రతంత్రాలకే వారికి ప్రాధ్యాన్యతలేదు. పంటాయతిరాజ్ మ్యూజియం, పదవుల నర్సుబాబుకే వారికి సమయం దాటడంలేదు. గట్టిగాఅదగగలిగినవాయకుడు-మనవాడు-ప్రభుత్వంలో లేడు. అవిశ్రాంతంతో, అసక్తితో, శ్రద్ధగాచేసే వాళ్ళూ లేరు. ప్రాధేయపడి చేసుకోవలసిన స్థితి.

అందుకే గోదావరి బెరాజ్, వంశధార ప్రాజెక్టులను వునాదిరాయి వేసిన వంగారు చేతితోనే సోమశిలకుకూడా ఒక రాయివేసి,రాతితో నరిపెట్టకుండా పని ప్రారంభించి జరిపించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని ప్రతిమలాడుతున్నాము, ప్రాధేయపడుతున్నాము, ప్రార్థిస్తున్నాము. 1969 జూలైలో కాకపోయినా 1970 జూలైలో అయినా శంకుస్థాపనచేయిందో, చేసో నెల్లూరుజిల్లావాసుల ఆశలు అంతరించి పోకుండాచూడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. నెల్లూరుజిల్లావాసులను అనాదరించవద్దని కోరుతున్నాము.

ఈ వారం విశేషాలు

సుప్రీంకోర్టులో శ్రీ గిరి

రాష్ట్రపతి ఎన్నిక వివాదంపై జరుగుతున్న దావాకు సంబంధించి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిగారు మొన్న సుప్రీంకోర్టుకు స్వయంగా హాజరై సాక్ష్యంచెప్పారు. తన ఎన్నిక ప్రచారంలో ప్రధాని ఇందిరమ్మ తోడ్పాటు పొందిందిలేదని, ఒక సందర్భంలో శ్రీ నిజలింగప్ప తనకు పూర్తి సహకారం అందజేయగలనని వాగ్దానం చేసాడని శ్రీ గిరిగారు తమ సాక్ష్యంలో చేర్కొన్నారు.

రాష్ట్రపతి అంతటివ్యక్తి కోర్టుకువెళ్ళి సాక్ష్యం, సంజాయిషీ చెప్పుకోవల్సిరావడం మన ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థలో అపురూపమైన విషయమేమరి. ఇంకా మనం ఎన్ని అపురూపమైన దృశ్యాలు చూడవల్సివస్తుందో!

ఇంతదాకా రాజకీయాల్లో 'ఎందరో మహానుభావులు' గా చలామణి అవుతున్న పెద్ద పెద్ద నాయకవర్యులంతాకూడా ఈ దావావిషయమై సుప్రీంకోర్టుముందు సాక్ష్యాలు ఇచ్చివున్నారు. 'దైవసాక్షిగా అంతా నిజమే చెప్తాను, ఆబద్ధం చెప్పను' అని ప్రమాణం చేసినవారైనా పిల్ల కోర్టు ముందర చెప్తున్నదంతా నిజమేనా అనేది వేరేవిషయం.

సుప్రీంకోర్టు – పార్లమెంటు

బ్యాంకుల జాతీయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేస్తూ తీర్పుచెప్పిన అనంతరం పార్లమెంటులో గోవధ నిషేధంపై చర్చ జరిగి నప్పుడు పూరీ శంకరాచార్యపై అసభ్య ప్రస్తావనలు చేయబడినందుకు పూరీ శంకరాచార్య భక్తులు కొందరుకల్సి మాజీ లోకసభ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి, మరో నల్గురు పార్లమెంటు సభ్యులపై దిల్లీ హైకోర్టులో పరువునష్టం దావావేస్తే అది కొట్టివేయబడినతర్వాత మళ్ళీ సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోబడింది. సుప్రీంకోర్టునుండి పిళ్ళకు నోటీసులు జారీచేయడమనేది వొకపెద్ద వివాదానికి దారితీసింది. నోటీసుకూ, సమ్మకాకూ భేదం వుందన్నారు ఫీఫ్టీన్ మినిస్టర్ మీదయతల్లారాయన. నోటీసుకూ సమ్మకాకు భేదం వీమీ లేదు అని పార్లమెంట్లో సభ్యుల అభిప్రాయం. పార్లమెంటు చర్చల్లో సభ్యులు ఏమి మాట్లాడినా అది కోర్టుకు తీసుకెళ్ళే అధికారం ఎవరికీలేదు-మన రాజ్యాంగం ప్రకారం. ఈ దోరణిలో ప్రస్తుతం ఈ వివాదం కొనసాగుతున్నది. పై అప్పీలుపై లేపు ఏప్రిల్ 29 తేదిన విచారణ ప్రారంభం కానున్నది. మూడ్రాళ్ళకడకు యీ వివాదం ఏ కొత్త వివాదాలకు దారి తీస్తుందో!

గుజరాత్ గయాస్యాములు

గుజరాత్ నిండిశేట్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి హితేంద్రదేశాయ్ గోయిందా కొట్టేటట్లున్నాడు. గత మాసం రోజులుగా హితేంద్రదేశాయ్‌కి ఎనురుచెట్టే రాజకీయ కుట్రలు కొనసాగుతున్నవి. జగజీవనరాం వచ్చి రహస్యంగా కలిసెట్టి వెళ్ళాడు. కొందరు ఇండిపెండెంట్లతో మాట్లాడారు. స్వతంత్రపార్టీ నా. నా. దేశాయ్‌కూడా అందుకుంటాడై కడకు తమ పార్టీనుండి బహిష్కరింపబడ్డాడు. ఇప్పుడు మళ్ళీ వున్నట్లుండి అరుగురు నిండిశేట్ సభ్యులు నిండిశేట్ కాంగ్రెస్ నుండి చీలిపోయి ఇండిపెండెంట్ కాంగ్రెస్ గుడారంలోకి చేరిపోయారు. దీంతో హితేంద్రదేశాయ్ కున్న మెజారిటీ మూడే మూడుకు దిగజారింది స్పీకరుతోకూడా కలుపుకొని. అక్కడ పార్టీల బలాబలాలిట: నిండిశేట్ కాంగ్రెస్ స్పీకరుతోకల్సి-86, స్వతంత్ర-34, ఇండిపెండెంట్ కాంగ్రెస్-7, మిగతా చిన్న పార్టీలు, స్వతంత్రులుకల్సి 18. మిగణంలో పిమ్మటా జరగాబ్బు అక్కడ.

కేరళ ఫలితాలు

ఇటీవల కేరళలో జరిగిన రెండు పురపాలక ఎన్నికల్లో కెప్టబ్లమ్యానిస్టు పీడిపోవడం గమనార్హమైన విషయం. కొచ్చరికు నుండి ముఖ్యమంత్రి అచ్యుతమీనన్ గెల్చాడు. తిరువనంతపురం ఇంతకు ముందుకూడా కైవసమే. కాకే సిలాంబర్ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ముస్లింలీగ్ మద్దతుతో గెల్చాడు. ఈ సిలాంబర్ 1966 నుండీ కూడా కెప్టబ్లం స్థానంగానే వుంటూవచ్చింది. ఇప్పుడు మళ్ళీ కోల్పోయింది.

మూడాళ్ళి

కలిగిరి రిజర్వాయరు క్రింద రెండవకారు

1969 సంవత్సరం డిసంబరు 22 తేది కోవూరు తాలూకా ఆఫీసులో జిల్లాకలెక్టరు గారి అధ్యక్షతన, జిల్లా రివెన్యూ ఆఫీసరు గారు, ఇరిగేషన్ జిల్లా అధికారుల సమక్షంలో, జరిగిన రెండవకారు మీటింగు సందర్భంలో, అనాడు కలిగిరి చెరువులో వుండే నీరు అంచనావేసి, పిల్లపైసర పద్ధెకాలకు ఒకతడిస్తే; అన్యాయంగా నాట్లు వేసిన వరైరుకు అవసరమైన నీరును దినహాయించుకొని, నిల్వవుండిన నీటిని, సదరన్ ఛానల్‌క్రింద 5000 ఎకరములకున్నూ; ఈస్టరన్ ఛానల్‌క్రింద 5000 ఎకరములకున్నూ రెండవకారు సాగుచేసే కానుటకు నీరు సక్రమంగాబడునని ప్రకటించ బడినది. అయితే మీటింగుకు హాజరైన వారికందరికిస్తి వర్మనెంటు తోనుగా ప్రకటించబడనున్న వ వ్వేరు 1 మొదలు 6 కాలముల వరకు 1200 ఎకరములకు కూడ పుత్రర్యులు యివ్వబడతాయని ధ్వనించినది.

అయితే చెరువులో అనాడు 22 అడుగులనీరు వుండినది. దీనినుండి డాలుగునీరు పస్తుండినది. గుండువల్ల వరిపోకలు పూర్తి అగునాటికి యీ 22 అడుగులనీరు నిలువ ఉండియే వున్నది.

చెరువులో నీరు 13 అడుగుల వరకు తగ్గినప్పటికి సదరన్ ఛానల్ తూముకు మాత్రము నీరు ఎక్కువు. అంతకన్నా తగ్గిన యీ తూముకు నీరురాదు. తర్వాత 4 అడుగులు తగ్గినా ఈస్టరన్ ఛానల్‌కు మాత్రం నీరు వచ్చుచుండును.

కాని పొగుబడి సమయము వచ్చునప్పటికి రెండుకాల్వల క్రింద పొగుబడి విస్తీర్ణంకు అధికారికంగా అనాడు ప్రకటించబడిన విస్తీర్ణమునకు రెండింతలు అయింది. అందువల్ల నీరు చెరువులో 14 1/2 అడుగుల నీరుమాత్రం వున్నది. పైరుకు యింకా 1 నెలా 10 రోజులకు పైగా నీరు కావలెను. పుత్రర్యులు యివ్వబడిన సదరన్ ఛానల్ క్రింద యింక పది – పదిహేను రోజుల వరకు శేషనుగా (యిప్పటికి నెలనుండి యిచ్చుచున్న పద్ధతిగా)వాడితే రావచ్చును. అయితే చట్ట ప్రకారం 15-5-70 వరకు నీటిని మరిమరి సర్ది సర్కారువారు-రైతులకు అందజేస్తారు. కాని చేలుమాత్రం పూటపూటకు తడిసి పోతవని నమ్మకం మాత్రం లేదు.

అయితే ప్రకటింపబడిన విస్తీర్ణం (సదరన్ ఛానల్ క్రింది) కన్నా పుత్రర్యులు యివ్వబడని ఈస్టరన్ ఛానల్ క్రింది విస్తీర్ణం మీం వున్యంచేసికొన్నదో మోకాటి లోతు నీరువున్నది.

సదరన్ ఛానల్ క్రింది విస్తీర్ణమునకు రెండవకారుకు పుత్రర్యులు యివ్వడం జరిగితే– ఈస్టరన్ ఛానల్ క్రింది నేల కొంత తగ్గించబడవలయునన్నమాట.

అదీగాక ప్రకటింపబడిన విస్తీర్ణమున కన్నా అధికం, ఒక్క యకరాకు గత సంవత్సరం నీరు సప్లయిచేయలేని యిర్రిగేషన్ అధికారులు, ఈ సంవత్సరం యింత అబందరగా ఎట్లు ఇవ్వగలిగినారు?

ఒక్కఎకరాకు రెండవకారు సాగుకు 200/- లు అయింది. మరుకారు 200/-లు ఫలితంవచ్చే వుంటే, మనుషులు పంటలు పోగొట్టుకొన్నాము. చేయవలసినవనితనం చేసుకొనలేక కొంతనందిని విపరీతమైన కలుపులు పట్టించుకొన్నాం. మహోధ్రమణి పువపనగిందిన పుత్రర్యులు లేని విస్తీర్ణంలో పుస్కలంగా నీరువున్నది.

రైతులు యివ్వబిన్నా కళ్ళుతెరచి, ఈ వివరీతనమం వదలకుండా ముందు ముందు తగిన జాగ్రత్తలు తీసుకొనేట్లు చేసుకొనాలి. అట్లుగాలేకపోతే పుత్రర్యులు యిచ్చబడిన విస్తీర్ణంగంటారు నిల్వవరుగావుంటూ

—కారుమంచి పిచ్చిరెడ్డి

నక్సలైట్ ఉద్యమం సృష్టికర్తలు ఎవరు?

మన రాజకీయాల్లో గజాయింపని, ప్రమాదకరమైన పరిణామం ఒకటి చోటు చేసుకోవడానికి కారణమైపోతున్నది. ఇదివరకటి, ఇంకా కొందరు ఈ పరిస్థితిలో పెనుగులాడుతున్నారు. అంతటా ఇటీవలి మన ధన్యవాదములు సూర్యం లోహియాపార్టీలో నడవడికి ప్రాధాన్యముండేది. ఇప్పుడూ అదివున్నది గాని దానితోపాటు సామాన్యులకు అర్థంగాని ఫిలాసఫీ, ఏంతవరకటి కన్పిస్తున్నది.

ఇప్పటి స్వతంత్రపార్టీ కొంతవరకు పటిష్టతపై అధికంగా దృష్టిపెట్టినట్లు తెలుస్తున్నది. ఈ పార్టీవారికి, ఇందిరాగాంధీ ధోరణికి చుక్కెదురు. సహజంగా, అందులో తప్పు, ఇందిరా ప్రభుత్వాన్ని తొలగించడానికి స్వతంత్రపార్టీ కృషిచేస్తుంది. ఇగ శివరాజు పరిపాలనలో తెప్పవంటివస్తే స్వతంత్రపార్టీ తనే స్వధర్మ నిర్వహణ చేస్తున్నది.

ఇదే ఆ స్వధర్మనిర్వహణలోనూ పరిణతి గల్గి ప్రవర్తించడానికి స్వతంత్రపార్టీ ప్రయత్నిస్తున్నది. ఇందిరా ప్రభుత్వాన్ని కూలద్రోయడమే ధర్మంగాదు, కూల్చడానికి ఎవరితోనైనా కలియడం న్యాయంకాదు. ఈ రెండు విషయాలను ఆ పార్టీ స్పష్టంచేసింది. ఇది మన రాజకీయాలలో ఒక శుభమైన పరిణామం.

విశ్వాసం కోల్పోయినందున, సభ్యత్వం తగ్గిపోయినందున మధ్యావధిలో ఇందిరా ప్రభుత్వాన్ని పడగొట్టడానికి తమపార్టీ పూనుకున్నదనిచెప్పి, ఆ ప్రయత్నంలో స్వతంత్రపార్టీ భాగాన్ని సంపూర్ణంగా లోహియా పార్టీ కార్యకర్తలు అనేకులిందామని. మొదటిది సోషలిస్టు పార్టీయైన లోహియాపార్టీ (సంయుక్త సోషలిస్టుపార్టీ) ఇటువంటి ప్రయత్నానికి విగడం చాలామంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజా సోషలిస్టుపార్టీ వైఖరి. మధ్యావధిలో పార్లమెంటరీ పార్టీ వైఖరి ఇందిరా ప్రభుత్వంపట్ల ఒక విధానాన్ని అనుసరించి వున్నవని. అటు పార్టీ విధానాలు వేర్వేరైనా, ఆ విధానాలలోనైనా, ప్రజల కర్తవ్యమయోజ్ఞంగా వున్నవనికూడా అంటున్నారు. ఎటువచ్చినా కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా తప్పుకొని, ఇందిరా కాంగ్రెసును బలపరచింది. ఇప్పుడు సంయుక్త సోషలిస్టు పార్టీ వర్షం పిన్నపిండి ఇందిరా ప్రభుత్వాన్ని పడగొట్టడానికి పూనుకున్నది. ఇది ఏమంత నమంజసంగాలేదని విమర్శకులు దాసిస్తున్నారు.

ఈ కారణంలో సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రతిపాదనను ఆ పార్టీ కార్యవర్గంలో బర్కుతోగా, అనుకూలతలేని అంశాలను, స్వతంత్రపార్టీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం వెల్లడిచేశారు: 1) పడగొట్టవలసింది ఒక ప్రభుత్వాన్ని పడగొట్టడం నిన్నటిమాట. 2) ప్రతిపక్షంలోవుండే ఇతరపార్టీలతో కార్యక్రమానుగుణంగా మాత్రమే పనిచేయవచ్చును. 3) ఆమేరకు పలు పార్టీలు కలిసి ఒక ప్రభుత్వాన్ని పిక్చరజే వచ్చినని స్థిరంచేసుకోవచ్చును. 4) అప్పుడు ఇవ్వబోయే ప్రభుత్వాన్ని పడగొట్టవచ్చును. 5) చేయబోయే ఉత్తరప్రదేశ్‌లో, బీహార్‌లో అలాగే అవుతుంది.

మొత్తము తమపార్టీ పనికివచ్చే పార్టీ కాదనిచెప్పి ఇందిరా కాంగ్రెసు కార్యకర్తలు మనసారా వివ

వారం వారం

రించారు: 1) రాష్ట్రంగంలో, ప్రజాస్వామ్య పద్ధతులలో అవిశ్వాసపార్టీని విశ్వాసం వుంచవచ్చును. 2) కమ్యూనిస్టు పార్టీలో పిలే పనికిరాదు-వాటిని నిషేధించవలెను: స్వతంత్రపార్టీ పట్టు. 3) ఇందిరా కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీలపై అధారం పడిపోతే, అపార్టీతోకూడా సంయుక్త సోషలిస్టు పార్టీ సంకోచించదు.

ఆఖరున చెప్పిన అంశం గమనింపదగినది. ఇదే మొదటిది కాదు. ఇందిరా కాంగ్రెసుకు- సంయుక్త సోషలిస్టులకూ పొత్తు కాస్త కుదిరితే కుదిరేనుగాని, స్వతంత్రకూ ఇందిరా సంస్కరణలేక స్వతంత్రకూ సంయుక్త సోషలిస్టులకూ పొత్తు ఎట్లాసాధ్యం?

ఇంతవరకు మనం లోహియా, రాజాజి వంటివారినే అయినామాయినా నమస్కరించుకుదివారం. ఇప్పటికి? పార్టీ నాయకులలో ఉపనాయకులలో అత్యధికులు అలోచనే చెందినట్టున్నారు!

స్వతంత్రపార్టీ మన రాజకీయాలలో ఉత్తరధ్రువమైతే, నగ్గలైట్‌పార్టీ దక్షిణధ్రువం. బంగాళంలో, ఆంధ్రలో, కేరళనాయంలో, ఇంకా ఇతరత్రా కొన్ని రాష్ట్రాలలో నగ్గలైట్ ఉద్యమం కలయతిరిగింది. బంగాళంలో మరీతక్కువగావున్నది.

నగ్గలైట్ ఉపద్రవాన్ని తీసివేసిన ప్రజాక్షేమం ప్రమాదమేనా? అదివుండి వ్యామోహనమేమో? అని వీరనారీ తారకేశ్వరి పార్లమెంటులో ప్రశ్నించింది. ఇప్పటి పరిస్థితిలో మరొక పార్టీ ప్రభుత్వం విజైనా వుండే నగ్గలైట్ ప్రమాదాన్ని అరికట్టి వుండునా?

ఇటీవలి నగ్గలైట్ ఉద్యమ నృష్టికర్తలు సిద్ధాంతాలకు వ్యక్తిచెప్పిన మన రాజకీయ నేతలు. ప్రభుత్వంలోవుంటూ సహాయనిరాకరణ ఒకప్పుడులో పాలుపంచుకోవాలనే పరువుగల వారెవరున్నారు? పిలుపాయకులు, మీరు చాలియనులు?

- వ్యోమగామంలో వుండే అద్భుతాల్లో ఇవి దివున్న రక్షణ ఆంతర్యాలు
- లెనిన్ - గాంధీజీ పోలికలు

వ్యోమగాములు భద్రంగా బయటికి రావడం ప్రపంచ శాస్త్రజ్ఞులకే కాదు, ప్రపంచ ప్రజలందరికీ ఆనందదాయకమైన విషయం. వారిని క్షేమంగా భూమికి చేర్చడానికి ఎన్నో ఏర్పాట్లు చేశారు. సైన్సులో మానవుడు సాధించిన ప్రగతికి ఇది తార్కాణం.

అంతరిక్షయానానికి కోట్లు ఖర్చు అవుతున్నది. రష్యాకు- అమెరికాకు పోటాపోటీపై నిశ్శబ్దంగా ప్రజల్ని వ్యయం చేస్తున్నారు.

ఎవరికి ముందు అంతరిక్షాన అగ్రస్థానాలు ఎక్కిస్తే అక్కడ వారు యుద్ధచర్య కనువైన స్థావరాలను నెలకొల్పుతారు. అందువలన స్పర్ధ, పోటీ అధికమైనది. అందువలన ఎంత ఖర్చయినా ఎవరూ లెక్కచేయడంలేదు.

మీరు చేసేవంతా మానవ కళ్యాణంకోసం అని ప్రచారం చేస్తున్నారే అవంతా మానుకొమ్మని. అలాచెప్పకుండా యుద్ధంలోకూడా మానవకళ్యాణం సంప్రాప్తించే మార్గం చర్చనీయాంశమవుతుంది. అంతరిక్ష యాత్రల ఉద్దేశ్యం సైన్సు మహిమను చాటడానికాదు.

ప్రపంచ ప్రజాభ్యుదయానికి ప్రయత్నం చేయడానికి ఇవి దివున్న రక్షణ ఆంతర్యాలు కల్పించడం అంటున్నారు అంతర్యం.

మామూలు మానవ సమస్యలన్నీ పరిష్కారం కావలసివుండగా అదనాని ఇవి దివు సాధించడానికే మనుషులనా? అని కొందరడిగే మాట నిజమే. కాని, ఇది అరణ్యరోదనం. మిగతాదంతా ఎంత చేసినా సామాన్యం. పంచలోకానికి పోయి వస్తే అయ్యతిం అంటారు గదా ఎవరైనా? అందుకోసం, ఆ లోకాల ప్రయాణం సామాన్యమైపోయిందాకా, అదివానుకూలత వుంటుంది. అదే అప్పుడైతే రావడానికేనా ఈ రాష్ట్రాలు అంతవ్యయం చేయడంలో కాదు. ఉత్తరోత్తర క్షేమ రక్షణ ఇందులో వున్నది.

I. C. B. M (సుశిక్షణ క్షిపణి) శతాబ్ది వరకు అంతరిక్షయాత్ర —కాపరి

NELLORE MUNICIPALITY

TENDER NOTICE

Sealed Tenders will be received for the following works in the prescribed form in the Municipal office, Nellore by the under signed upto 4-00 p.m. on 8-5-70. Tenders received shall be opened at 4-30 p.m. on the same day in the presence of the tenderers present. Tender documents can be had on payment of Rs 2-06 for the each work in the Municipal treasury on or before 7-5-70 in the Municipal Engineering office, Nellore. Tender deposit shall be paid on or before 7-5-70 in the Municipal Treasury and challan enclosed with the Tender. No cheques for earnest deposit will be accepted. Tenderer should abide the conditions prescribed in G O M. S. No. 670, M. A dated 7-10-67

S No	Description	Estimate Amount	Tender Deposit
1	Providing 4" granite metal layer for the subedarpeta road from the culvert on Uyyalakalva at Santhi hotel upto Youth Congress office, Nellore.	Rs. 14,800	Rs 740
2	Providing W. B. M. road on it B T. Surface with sand seal coat for the subedarpet road from the culvert at Youth Congress Office upto western gate of New Talkies.	14,000	700
3	Laying of W. B. M road from P. W D culvert at Santhi Hotel to Nagulmitta road	10,500	525
4	Collection of patch metal and gravel for patch work for west of trunk road and east of chinnabazar, Nellore	11,000	550
5	Supply of 16 Godrej Tubulor Chairs (CH7) 8 to the Council Hall, and 8 to the Chairman chamber for E. C. Meetings	2,120	106

(Sd) M. A Rasheed,
Secretary.

నెల్లూరు ఎన్నికలు

విశ్లేషకుడు

కౌన్సిల్ అభ్యర్థులు

స్థానిక సంస్థలనుంచి కాంగ్రెస్ అభ్యర్థులెవరు?

ఇది ఇంకా తేలలేదు.

కొత్తగా ప్రస్తావనకు వచ్చిన శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి అభ్యర్థిత్వముంది. ఇది నిర్ణయమైపోయినట్లే లాంఛనమన్న. ఇది విపాదరహితంగా తేలిపోయినట్లుగా భావించవచ్చు. కొందరి నాయకుల్లో చర్చించారు నిర్ణయించాలట. నాయకుల్లో ఎవరిగితే ఇప్పుడు తొందరేముంది అన్నారు. ఎలాగా నామినేషన్లు మే 20 తేదీ వుంటాయన్న. పంచాయతీ ఎన్నికలు పట్టణం వాయిదాపడితే, ఇదీ వాయిదాపడుతుంది, అప్పుడే వుంటుంది చెప్పలేము. అంటే నామినేషన్లకు నెలరోజులుకూడా వుండవన్నమాట. అందువల్ల అభ్యర్థుల నిర్ణయానికి, నాయకులకు కావిస్తున్నట్లు. తొందరలేకుండా పోలేదు.

ఎస్. వి. కే. తన అభ్యర్థిత్వాన్ని ముఖ్యమంత్రి అమోదించాడని, ప్రచారం కూడా చేసుకోమన్నాడని చెప్తున్నాడు. దాని శ్రీశైలం వార్తలు దీన్ని ధృవపరచడం లేదు (28 తేదీ ముఖ్యమంత్రి శ్రీశైలంలో వుండినారు. నెల్లూరు నాయకులం కొందరు అక్కడకు పోయివచ్చారు).

పెద్దిరెడ్డి గోపాలకృష్ణారెడ్డిగారి ప్రయత్నం మొరబున్నది. అదేమైందీ తెలియదు.

కొత్తగా ముఖ్యమంత్రి పర్యటన ప్రణాళిక మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ఒకడున్నాడు. ప్రకటించినదానికి ఈయనకు ముఖ్యమంత్రి పిలిచం చూపించబోతారో తెలియదు. కౌన్సిల్ రెండవస్థానం యాయనకు ఇస్తాడా? ఈ మార్పు మాటలసందర్భంలో ఒక ముఖ్యుడు గోపాలకృష్ణారెడ్డికి ముఖ్యమంత్రి ఒక మంత్రిత్వం ఇచ్చినా ఇవ్వవచ్చునేమో నన్నాడు. ఏదైనా అధారం వుండి అన్నాడో, యధాలాపంగా అన్నాడో తెలియనుకాని, ఇటువంటి సంవత్సరాలలో మంచి లాభమే ముట్టచెప్పబడుతుంటుంది. గోపాలయ్య అదృష్టం ఎట్లావుందోమరి! మే 2 తేది తేలవచ్చునని తెలుస్తున్నది.

ఈ రోజు సాయంత్రం హైదరాబాదు నుండి వచ్చిన ఒక వర్తమానం గోపాలకృష్ణారెడ్డికి కౌన్సిల్ టికెట్ ఇవ్వబడినట్లు చెప్తుంది. ఏ గోపాలకృష్ణారెడ్డి అయింది స్పష్టంగా తెలియలేదు. ధృవపరచుకోడానికి వ్రాయలేదు. మేనకూరు గోపాలకృష్ణారెడ్డి అయినా కావచ్చు, పెద్దిరెడ్డి గోపాలకృష్ణారెడ్డిఅయినా కావచ్చు. కాని సమయమును సందర్భము మొదటివారి పేరుకే అనుకూలమేమో అనిపిస్తుంది. ఈ రోజు వాతుంటే, రేపైనా వినబోతాంగదా!

నామినేషన్ల మాలకొండారెడ్డిగారు దారంలోజులపాటు నెల్లూరులో మకాంవేసి హైదరాబాదుకు తిరిగిపోయారు. ముఖ్యమంత్రి తన అభ్యర్థిత్వానికి సమ్మతించేనని చెబుతున్నారు. నాయుడుగారి బమ్మగా ఖాందమని చెప్పాడని. నాయుడుగారికి ఇంతో అభ్యంతరేదని అంటాడు. ఏదైనా కావలసినవాడనే మా విమర్శకు జవాబుచెప్తూ, శాసనమండలి తనవంటి అనుభవజ్ఞులకు వుద్దేశించబడిందని; అందువల్ల తాను తగిన అభ్యర్థినని శ్రీ మాలకొండారెడ్డిగారంటారు. తాను హైదరాబాదులో వుంటున్నా, నెల్లూరుకిల్లా వాడ్డేనని చెప్తారు. ఇందులో మనం కాదనవలసిన అంశాలేమిలేవు.

ఇక మాలకొండారెడ్డిగారు ఒక న్యాయశాస్త్ర సంబంధమైన అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. లేవు శాసనమండలికి ఎరగబోయే ఎన్నికల్లో ఓటర్లు పంచాయతీకి కొత్తగా ఎన్నుకోబడేవారా, లేక పాతవారేనా? అనేది మీమాంస. కాని పాతవారే ఓటర్లని చెప్తున్నారు. కాకుంటే ఎన్నికలం ఇప్పుడు జరిగే పిలుపుండదు గదా!

ఇదీ ఇప్పటివరకు తెలిసిన కౌన్సిల్ ఎన్నికల వార్తలు.

మరో 8 మంది అరెస్టు

కార్పపాశం నగ్జలైట్ మిలంతానికి సంబంధించి మరో 8 మంది అరెస్టు గావింపబడినారు. అరెస్టయినవారు– కటికల ఓబులుగాడు, నేతగాని యూసఫ్, కటికల తిరుపతిగాడు, కొప్పాలవెంకయ్య, ఎనిగాల రాగడు, పాపిటం చిన్నయ్య, మైనంపాటి వెంకయ్య, గొల్లవెంకయ్య. కార్పపాశంకేసులో ఇంతవరకు అరెస్టు చేయబడిన మొత్తం 17 మంది మీద కావలి కోర్టులో ప్రాథమిక చార్జిషీటు దాఖలు చేయబడింది.

మరో 7 బాంబులు- ఇంకో వ్యక్తి అరెస్టు

పార్లపల్లి బాంబ్రపేలుడుకు సంబంధించి పూండ్ల వెంకటసుబ్బయ్య అనే అతని తోటి మరో 7 బాంబులను కూడా పట్టుకున్నట్లు తెలుస్తున్నది. నగ్జలైట్లచే తయారు చేయబడి, వారి దాడులలో వుపయోగించడుద్దేశించిన యీ బాంబుల వుత్పత్తి కేంద్ర మేదో బయటకు తీయడానికి పోలీస్ గట్టి ప్రయత్నం చేస్తున్నట్లున్నది.

బాంబ్రపేలుడులో గాయపడిన జయరామయ్య ఇంకా పెద్దాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడట.

కోర్టు సెలవలు

అన్ని సివిల్ కోర్టులు 25 తేది సాయంత్రం మూతబడుతవి. తిరుగా మునిసిఫ్ కోర్టులు బుధ 1 తేదీ; సబ్ కోర్టులు, జిల్లా కోర్టు బుధ 18 తేది తెరువబడుతవి.

రోటరీలో మంత్రి శ్రీ సంజీవరెడ్డి

నెల్లూరు రోటరీమీటింగులో మంత్రి శ్రీ అనం సంజీవరెడ్డి సివిల్‌సప్లయిలు, రాష్ట్ర రాజకీయాలనుగూర్చి అమూల్యసంగం చేశాడు. రోటరీక్లబ్ అంటే రాజకీయవేదిక కాదు. అ కేదా శ్రీ సంజీవరెడ్డి వుపన్యాసం తీరులో కనుపించింది. ఇతరరాష్ట్రాలకు ధాన్యం రవాణాపోవడంలేదు నిల్వధాన్యం మూడునాలుగుమాసాల్లో తొలగించవచ్చునని శ్రీ సంజీవరెడ్డి చెప్పడిందారు. రాష్ట్రంలో అహారమండలాల రద్దుకు ముద్రాసే మనకు మార్గదర్శకమైనదన్నారు. ఇక రాష్ట్ర రాజకీయాలకు సంబంధించి బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వ సుస్థిరతకు భంగమేలేదన్నారు.

ఆరాత్రి సంజీవరెడ్డి గౌరవార్థం పి.వి. రమణారెడ్డి - మేనకూరు మోహనరామ రెడ్డి - మహమ్మద్ హైదర్ - వినుగ వగైరా రామరెడ్డిగారలుఅలని, వి.ఆర్.హైస్కూలు సుందరోద్యానంలో విందుచేశారు. అద్భుత రంగా వుండినది వాతావరణం.

మరణం

ఇ. వ. పేర్మా చంద్రశేఖరరెడ్డిగారి పినతండ్రి, పాతకోవ్వాల్లో బాగా పిలిన వ్యక్తి శ్రీ నల్లపరెడ్డి బాలకృష్ణారెడ్డి పక్షవాత వ్యాధిగ్రస్తుడై 23 తేది రాత్రి మరణించాడు. వయస్సు 65 సంవత్సరాలు.

పెండ్లింపు

కోవూరు నమితిరాజు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి కుమారుని అనుష్యంతుడు విజయకుమారరెడ్డికి; పారుటూవాసి,అగుడు గిగుడులేని ఐశ్వర్యవంతుడు, సౌమ్యుడు శ్రీ పొన్నపోలు పెంచలరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి సుభాషిణికి 19 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిగింది. ఆహూత సందోహం ఎక్కువగానే వుండినది.

• • •

సాహిత్యప్రియుడు, అభ్యుదయ కర్షకుడు, మృత్యుంజయుడు అయిన శ్రీ వై.వి. రెడ్డి బాహాత్రి; అంటే శ్రీ పోలంరెడ్డి నారాయణరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి సుమనికి; నల్లొండజిల్లా బంగారిగడ్డ గ్రామం శ్రీ పాల్వాయి గురునాథరెడ్డి కుమారుడు శ్రీ నరేంద్రకు 22 తేది కొత్తూరులో వై. వి. రెడ్డిగారింట వివాహం జరిగింది.

అమ్మాయి పి. వి., అబ్బాయి ఎం. ఎ. అబ్బాయి అటు తెలంగాణా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డికి, ఇటు కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ గోవర్ధన రెడ్డికి భగ్గర బంధువు. గోవర్ధనరెడ్డి, తెలంగాణా రెండవ ప్రతానమిలి నాయకుడు శ్రీ శ్రీధర్‌రెడ్డి, ఇంకా పెక్కుమంది తెలంగాణా యువకులు వివాహానికి హాజరైనారు. హాలికుడు వారినే అడుగుతుండినాడు –"మీకు మేము (అంటే ఆంధ్రప్రాంతీయులు) పనికిరాము; మా పిల్లలుమాత్రం కావాలా!" అని. వాళ్ళు నవ్వుతో జవాబు చెప్తుండినారు.

ఇంటివద్దపెళ్ళి, బంధు-బంధోళాయిగా, రద్దీరహితంగా, కమ్మగా వుండినాయి.

అంతర్జాతీయ రాకపోకలు

బ్రిటిష్‌లో డాక్టరుగా కుదురుంది నమేతంగా దాదాపు స్థిరపడిపోయిన అల్లివరం శ్రీ వీరారెడ్డి, వారి సతీమణి డాక్టరు కృపా మయి చుట్టపు చూపుగా ఇటీవల స్వదేశం తిరిగివచ్చి స్వస్థానంలో బంధుమిత్రుల మధ్య గడిపి త్వరలోనే బ్రిటిష్‌కు తిరిగి వెళ్ళిపోతోవున్నారు.

• • •

శ్రీ వై. వి. రెడ్డి మనమడు, బరోడాలో సారాబాయిగారి కంప్యూటర్ కంపెనిలో వున్నతోద్యోగంలో వున్న శ్రీ పాలగోపాల రెడ్డి రేపు మే మొదటివారంలో ప్రత్యేక శిక్షణకోసమై ఇటలీ, స్విట్జర్లాండ్, బ్రిటన్ దేశాల పర్యటనకు వెళ్తున్నారు.

• • •

వింజమూర్ ఎడిసియసు శ్రీ బత్తెన రామకోటారెడ్డి కుమార్తె, ఇస్పోర్ట్స్‌లోను, బ్యాడ్ మింటింగ్‌లోను ప్రవీణురాలైన శ్రీమతి ఇంద్రసేన, బదారేళ్ళక్రితమే అమెరికాలో వుద్యోగరీత్యా స్థిరపడ్డ తనభర్తతో కూటు వుండేందుకు ఇటీవలనే బయలుదేరి వెళ్ళింది. యాపాటికెవ్వుడో అమెరికా చేరి కూడా వుంటుంది.

నెల్లూరు బజారు

మొలగొలుసులు పాతవి వుట్టి	15	580-00
మొలగొలుకు కొత్తవి	,,	540-00
బి. ఇ. బి.	,,	575-00
బొంగనంబర్లు		480-00
తెల్లకేసర్లు		420-00
ఎర్రకేసర్లు		400-00
బి. ఆర్. 8		420-00
యాళ్ళర్లు		360-00

కుందేళ్ళు తోకపిల్లి

(8 వ పేజీకొరవ)

అవస్తవపడుతుంటే, ఇంక డబుల్ రోడ్ రిక్షాలను ఈ నిగ్గుమాలిన పౌరాణ్యము నెల్లూరు రోడ్లమీద పరిలడం ఇప్పట్లో సాధ్యమా? ఉదాహరణకు రైల్వేస్టేషనుకు పోయే దగ్గర బోన విగ్రహం కింద గా అండర్ బ్రిడ్జి బంజ్ఞలో ఎప్పుడూ మోకాటిలోతుమట్టు పేరుకోపుంటుంది. అక్కడ హుమూలా రిక్షానే దిగి నడిపించుకొని రావల్సివుంటుంది. ఇట్లాంటి అవస్థలు ఇప్పుడేవుంటే యిక డబుల్ రిక్షాలు తిరిగేంత యోగ్యంగా వున్నాయా మన నెల్లూరురోడ్లు? అవ్వ!

నిజమైన రిక్షా కార్మికనాయకుడెవడైనా వుంటే; వాళ్ళ మనసు ఎరిగిన కార్మిక నాయకుడెవడైనా ఈ నెల్లూరులో వుంటే- ముందు ఈ రోడ్లు బాగుచేయించేదాకా మేము రిక్షాలు నడిపేందుకు వీలంటూ సమ్మె లేవదీసివుండును. ఆ నాయకులూలేరు. ఈ రోడ్లు బాగుపడే యోగ్యతా మనకులేదు.

ఇప్పుడు సమ్మెకు కారణమేమిటయ్యా అంటే- దాదాపు రెండు మూడేళ్లనుండి రిక్షాబాడుగ 2½ రూపాయి వుంటున్నది. రిక్షా కార్మికులు యజమానులకు అంత చెల్లిస్తూ వస్తున్నారు. అయితే ఇప్పుడు టొబాకోస్సు లెక్కువై, అందులో ప్రయాణించేవారి సంఖ్య ఎక్కువై, రోజల్లా రిక్షాలాగేమాళ్ళకొచ్చే దినసరి ఆదాయం (వాళ్లు యజమానులకు చెల్లించాల్సివచ్చే బాడుగపోను) తగ్గిపోతున్నదని– ఈ రిక్షా వాళ్ళపై నాయకత్వంచేపట్టిన అనతికాలంలోనే గ్రహించినవాడై ఎల్విగారు- 1967 నుండి వుంటూవస్తున్న 2½ రూపాయల రిక్షా బాడుగను 2 రూపాయలకు తగ్గించాలనే వుద్యమం లేవదీసి కడకు ఆరునెలల నుండి నే స్తున్న యీ నమ్మెదాకా లాక్కొచ్చాడు. రిక్షా యజమానులు చెప్పే దేమంటే అన్నిధరలూ పెరిగిపోతుంటే ఈ రోజుల్లో మేము కూడా రోజుబాడుగ 3 రూపాయలకు పెంచాల్సిందిపోయి 2 రూపాయలకు తగ్గించుకోమనడం సుదేనా అంటున్నారు. అంతేకదా ఎవరి గోడు వాడిది. ఈలోపలవరకూ ఇద్దరిమధ్యా సమాధానం కుదుర్చలేదు. ఇంతవరకూ వ్యతాంతిధారణిలో సాగుతున్న సమ్మె ఇపుడు ఏ రూపంలోకి పోతుందో అంటున్నారు. మెరసి ఎంత ఆరునెలలా రిక్షాలు లేక చాలామంది చాలా ఫలాలుగా ఇబ్బంది పడ్తున్నారు. ప్రభుత్వం లోని అధికారులైనా దీనవతినుంచి పరిష్కారం చేయడం అవసరంలేదా?

• • •

నెల్లూర్లో వుండే ఈ రోడ్ల వైఖరిని తోడు –ఈ రోడ్డు మాది ఆ రోడ్డు మీది అనే అధ్వర్యుయిజమెంటు బోర్డులు అక్కడక్కడా వెలసివున్నాయి. సిగ్గుచేటుకాకపోతే సరి. "ఎంబర్ గవర్నమెంట్ రోడ్" అనే బోర్డులం వెలిసాయి– అంటే మిగతావన్నీ మున్సిపాల్టీ రోడ్లు-అని అర్థం చేసుకోమని హరాకు కాబోలు. మన కారు రోడ్లు మద్రాసునగరంలోవుంటే మరిగా నున్నగావుండేయోగం ఇంకో దశాబ్దానికైనా వస్తుందా? ఎందుకు వస్తుంది ఈ రోడ్లశాఖ ఇంజనీర్లూ, కంట్రాక్టర్లూ వుండేంతకాలం?

ఇవన్నీ పోగుండి– వి. ఆర్. కాలేజి కూడలిరోడ్డులో, ట్రాఫిక్ పోలీసుంటే సెంటర్‌కు విస్తీర్ణంగా సిమ్లా హోటల్ వైపున రోడ్డు మధ్యన రెండు ఇనుప స్తంభాల ముక్కలు రోడ్డుస్థాయి కొలతంతరం ఎత్తున నిక్కబొడుచుకొచ్చి వున్నాయి. అవి తట్టుకొని ఎదం వస్తారనే జ్ఞానం మనవాళ్ళకు లేకుండా పోతున్నదిగదా! అట్టనే సెంట్రల్ క్రైంబ్రాంచి పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డుమధ్యన ఎలక్ట్రిక్ పోలుకు కట్టిన మొత్త కు ఇనపతల రోడ్డుకు పైన మూడడుగుల ఎత్తున రాడ స్తంభం ముక్క పొడుచుకొని వచ్చుంది. రోడ్డ గతుకులలోపాటు ఈ స్తంభం ముక్కలు కూడానా? మిమ్ని తొలగించడమ్మా రోడ్డ శాఖవారూ, లేకుంటే పాదచారులుగా వెళ్ళే జనాలుమీమిని తట్టుకొని రోర్లపడ్తారు.

• • •

వి. ఆర్. కాలేజి ఎంట్రన్స్ పిల్లాళ్లకు సంబంధించి పాత బోర్డులిన్నును నిరి చేయడం, తర్వాత కొత్తగా బోర్డులనేర్పు కునేందుకు చేయవల్సిన ప్రిపరేషన్లనుగూర్చి మొన్న కమిటీ మీటింగులో పెద్దగా మార్పు లేమి చేసినట్లులేదు. కొత్త బోర్డుగా నమోదు చేసుకునేందుకు పూర్వవిద్యార్థులు కట్టవల్సిన రుసుం 10 రూపాయలు. వయస్సు 21 సంవత్సరాలు పూర్తయి వుండాలి; ఈ కాలేజి (గేర ప్రైవేట్లు) వదిలి 2 సంవత్సరాలైవుండాలి, మరో కాలేజిలో ఎక్కడా ఇప్పుడు విద్యార్థిగా వుండే బోర్డుగా చేరేందుకు వీల్లేదు. ఇన్ రూల్స్, పద్ధతిగా వున్నాయి మరి.

కాలేజివాళ్ళు తిరిగి యీ పేరులో బోర్డుగా చేర్పించే వుద్యమం చేపడితే కనీసం 1 లక్ష రూపాలైనా నిధిరూపంలో వసూలు చేయవచ్చు. ఇంతవరకూ బోర్డును చేర్పించడం ఎప్పటినుండి ప్రారంభమవుతుందో? మొత్తానికి పంచాయతీ ఎలక్షన్లకార్యక్రమంవల్లా కాలేజి కమిటీ ఎలక్షన్లు జరగొమ్మనుంటున్నారు విషయజ్ఞులు. చూద్దాం.

• • •

వెనుక వొక్కడే అయినా వెనిబంధు బాష్యాలు మెండయ్యాయి. అందరినీ శత జయంతి సభలు చెప్టాలనీ, ఇంతో-పోదియట్ మిత్రమండలి అధ్వర్యంలో రెట్టింపు విజృంభణగా జరిగాయి. చెట్టం చాటున్ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, రెట్టచాటున్ శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, మధ్యానంలో వున్న రష్యా వైస్‌కాన్సుల్ ఎల్. వి. సాలోకిన ప్రభృతులు మాట్లాడారు. శ్రీ సుందరయ్య ప్రసంగంలో నక్సలైట్ వైఖరుపును ఎత్తి తక్కువ వనులుగా పేర్కొన్నాడు, కాని తాళ్ళపాలెం కేసు దర్యాప్తుకోరులో కనువిప్పు కమ్యూనిస్టు కార్యకర్తలంటే పోలీసులు కన్నడీలోకి తీసుకొని నెలలు కాలాలపాటు అరెస్టులేకుండా చూసుకుంటూ నానాహింసలు పెట్టడం మోరం అన్నాడు.

నూజివీడు డి. ము. కోర్టులో

Sc. 75 of 69 E. P. 127 of 69

నిమ్మగడ్డ ప్రసాదరావు —పి. హో.

కంభర్ల అంజయ్య —వె. పి.

యీ నెంబరు పిటీషన్‌లోని వె. పి. భాగాలు స్థిరాస్తిని పైకోర్టువారియొక్క 4-3-70 తేదిన వేలంచేయబడును. కావలసినవారు పాడుకోగలరు. కృష్ణాజిల్లా గూడవల్లి గ్రామంలో వె. పి. స్థానిక హిందూ ముస్లిములలోవుండి వేలంపాటకి స్థిరాస్తి వివరం: నివేశస్థలం 93 బ. గ, 868 బ. మీ. మాన్యులం [తూ] కంభర్ల సుబ్బారావు గృహమునకు పెళ్ళు దారి [ప] బజారు [ప] కంభర్ల రమణాళం స్థలం [ఉ] కంభర్ల సుబ్బారావు స్థలం యీ హద్దులమధ్య నివేశస్థలం 93 బ. గ. వి. హో. ఖరీదు రూ. 80 బ. అ మీ వా ఖరీదు రూ. 95 బ.

—గొల్లపూడి వేంకటరావు.
సబ్‌కోర్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



గమనిక

నగరంలో దూపికేలు బీడీలు కనబడుటచే బీడి అభిమానులు గణేష్ బీడి తేబిల్లును గుర్తించ ప్రార్థన

వీరు టు బాము అండ్ కో
వేలూరు N A.
పో. బా. నె. 23. ఫోన్: 617.

బోరు తిప్పినట్లే!

(మొదటిపేజీతరువాయి)

నిజమేనేమో! ఇటువంటి కారణాలెన్నో వున్నాయి గోపాలకృష్ణారెడ్డి మార్పులో.

ఎన్నైనా కారణాలుండవచ్చు. గోపాలకృష్ణారెడ్డి దృష్టిలో మారడం మంచిదే కావచ్చు. అమిత స్వతంత్రాన్ని ప్రశ్నించే హక్కు ఎవరికీలేదు. మారాలనుకున్నపుడు, దాదాపు మాటయిచ్చి వచ్చినపుడు, అనుక్షణం మార్పు ఒత్తిడికి గురియవుతున్నపుడు తన అభిప్రాయాన్ని నిర్భయంగా, నిష్కపటంగా చెప్పివేసి, సిండికేట్‌కు ఒక సలాం పెట్టి పోయివుంటే అడిగేదెవరు? పార్టీ మీటింగు, గ్రూపుమీటింగులు శతశతంగ మెండుగు? పార్టీఅంతా ఆయనతో వస్తుందా? గ్రూపు అమోఘమంత్ర చేస్తుందా? గోపాలకృష్ణారెడ్డి ఇక్కడ పొరపాటుచేశాడని మాఅభిప్రాయం. ఇదికాక ఒకతప్పు చెయ్యబోయ్యి చెంపశవ్యలుచేశాడు. 12 తేది సమావేశం జరిగినపుడు తాను మారడం విరమించుకున్నానన్నాడు; 21 తేది సమావేశం విశ్వాసుచేశాడు. ఆ సమావేశంలో నిర్ణయమేమి జరుగరాదుపోయినా, తనపాటికి తాను పోయాడు. యాపోవడమనేది మొదట్నే జరిగిపొయివుంటే అనుకునేదే వుండదు గదా! మార్పునాలి ఒక్కనెల్లారులోనే వివరణంలేదు; దేశమంతటా వీస్తున్నది. అటువంటప్పుడు గోపాలకృష్ణారెడ్డి ఒకట్టి అనుకునే వీలే లేకుండాపోయేది!

మొత్తానికి కొత్తగా రాజకీయాల్లో ప్రవేశించిన గోపాలకృష్ణారెడ్డి చేయతగని పనే చేశాడు. సిండికేట్–ఇండికేట్‌లు యిట్టనే వుండవచ్చు, లేక ఏకం కావచ్చు. జిల్లాలోని గ్రూపులు యీ విధంగానే కొనసాగవచ్చు, లేక సర్దుబాటైపోవచ్చు. గోపాలకృష్ణారెడ్డి ఇప్పటివలెనే ఒకవిల్లా కాంగ్రెసు సభ్యుడుగా ఇంకో ఏడాదిన్నర పదవిలో వుండవచ్చు, లేక ఇంతో వున్నతమైన పదవికి పోవచ్చు. కాని ఈ మచ్చమాత్రం మానిపోదు.

★ ★ ★

21 తేది గోపాలకృష్ణారెడ్డిగారి గ్రూపు మీటింగు జరిగింది. అచ్చు అమ్మోనాలతోనే అందరినీ పిలిచారు. ఇదివరకెన్నడూ ఈ విధంగా పిలిచిందిలేదు. గ్రూపుకు సంబంధించనివాళ్ళనుకూడా పిలిచినట్లున్నాడు గోపాలకృష్ణారెడ్డి. తన వాదానికి, తన వైఖరికి బలంగా, అనుకూలంగానివారిని పిలిచాడో వీడో తెలియదు. సమావేశంలో పెద్ద వాగ్యుద్ధమే జరిగిందట. చర్చల్లో పాల్గొన్న ఒక కొత్త రాజకీయవాది అన్నాడు– "కొట్టులోదానికి కొత్రలంలేదు. లేకుంటే అంతవరకి జరిగివుండేదని పించింది"– అన్నాడు. అంతవేడి, వుద్రేకం వుండినాయన్నారు!

ఇదొక విచిత్రమైన, విడ్డూరమైన సమావేశము. ఇది అనంవారి వ్యతిరేక గ్రూపు క్రింద లెక్క. న్యాయమైతే దీని వునికి నిప్పటికి అర్థమేలేదు. ఇందులో సిండికేట్లు, సిండికేట్లు వున్నారు. బ్రహ్మానందరెడ్డిని అనుసరించేవారున్నారు, వ్యతిరేకించేవారున్నారు. ఈ విన్నశక్తులకు చాప్తర్ ఎట్లా కుదురుతుందో మాకు అర్థం కావడంలేదు. అనంవారి వ్యతిరేకత అనేదానికి పూర్వమున్న కారణము, ప్రత్యేక, బలము యీనాడు లేవు. ఈ నాడు అదొక చెంపమైన నినాదమని వారి అభిప్రాయం. మాలో వికీభవించలేని మిత్రులు మొక్కువుంది వుండవచ్చు; కాని మా నిశ్చితాభిప్రాయమది. లేపు ముఖ్యమంత్రిగారు ఏ జిల్లా సమస్య జోలోవైనా ఒక ఆదేశమిస్తారు; అయనిచ్చే ఆదేశం అనంవారికి అనుకూలమైనదే అవుతుంది. దాన్ని వ్యతిరేకించి వ్యవహరించే సాహసం యీ గ్రూపులో అధికారపక్షంగా మెజారిటీ అవుతున్న వారిలో ఒక్కరికైనా వుంటుందేమో చెప్పమనండి! అది లేనపుడు అనంవారి వ్యతిరేకవర్గం అనేదానికి అర్థమేముంది? మేము వంతా ఎందుకంటున్నామంటే: మొన్న 21 తేది మీటింగులో అధికారపక్షంగా దాపించబడే ముఖ్యులు ఒక్కొక్కరు తామంతా జిల్లాలో అనంవారికి వ్యతిరేకంగా గట్టిగా నిలబడగలమని బల్లగుద్ది చెప్పారట. ఈ వంచన చేసేవారని మేమడుగుతున్నాము! జిల్లాలో గ్రూపులనేవివుంటే– అధికార కాంగ్రెసులో వుండవచ్చు; సిండికేట్ కాంగ్రెసులోనూ వుండవచ్చు; అంతేకాని రెంటితో కూడిన గ్రూపుకు అస్కారంలేదు, అర్థంలేదు.

21 తేది సమావేశానికి శ్రీ చెంచురామానాయుడుగారు వస్తారన్నారు. ఆయన రాగలిగినట్లులేదు. వాగ్యుద్ధాంతో అలసి ఎవరి దారిన వారు పోయిన తర్వాత, అనాడు అర్థరాత్రికేమో నాయుడుగారు వచ్చారట. 22 తేదీ అంతా నెల్లూరులోనే వుండినారు. మళ్ళీ ఆ జనమంతా చేరారు. మంతనాలు జరిపారు. ఈ చర్చలకు, మంతనాలకు నాయుడుగారు ఒక సాక్షిగా వున్నట్లుండినారే కాని; తన అభిప్రాయమిది అని చెప్పినట్లులేదు. ఒక్క విషయం మాత్రం స్పష్టం: గోపాలకృష్ణారెడ్డి మార్పును సమర్థించినవారు, ఆ అభిప్రాయాన్ని హర్షించినవారు బహు తక్కువ. అయన్ను బలపరచిన వారెవరైనావుంటే, వారు ఈ హాటికే బ్రహ్మానందరెడ్డిగారి పార్టీలో వుంటూ, ఆయన ఆదేశాలను శిరసావహిస్తున్నవారే కాని; సిండికేటేయుడొక్కడూ గోపాలకృష్ణారెడ్డి అభిప్రాయాన్ని బలపరచినవారు లేరు. దీన్నిబట్టి మా కొక అనుమానమేస్తున్నది, బ్రహ్మానందరెడ్డి వర్గంలోనే, అనంవారి వ్యతిరేక వర్గాన్ని బలపరుచుకునే ప్రయత్నం కొత్తగా పీడైనావుందా? దానికెంతవరకు అవకాశ మున్నదనేది కూడా అనుమానమే.

నాయుడుగారికి సంబంధించినంతవరకు గోపాలకృష్ణారెడ్డి మార్పును ప్రోత్సహించడంకాని, వ్యతిరేకించడంకాని జరగలేదన్నారు. ఈ విషయంలో నాయుడుగారి నిజాభిప్రాయాలు తెలుసుకునే అవకాశం యీ పరిశీలకుడికి కలిగింది. వారి అభిప్రాయాలు సముచితంగా వున్నాయని ఇప్పుడు తప్పదు.

అసలు కొందరంటారు– ఈ సమావేశంలో నాయుడుగార్ని రంగంలోకిలాగి, వారు గోపాలకృష్ణారెడ్డి మార్పుకు వ్యతిరేకి అనిపించి, దాన్ని ముఖ్యమంత్రివరకు తీసుకపోవాలని కొందరు ప్రయత్నించారంట. గూడూరు ఎం. ఎల్. ఎ. వంటివారు రాజకీయ పరిణామంలో అరితేరినవారు కావచ్చుకాని; నాయుడుగారు అంత సులభులుకాదు. అయన కొందరపడి బయట పడరు; ఒక్క అభిప్రాయానికొస్తే వెనక్కిపోరు. ఎట్టనించీనేడు 21 తేది సమావేశం ఏమి నిర్ణయం చేయలేదు. ఎవరుంటాలు వెడమటాలుగా ఎవరిపాటికి వారు విడిపోయినట్లున్నారు.

★ ★ ★

21 తేది సమావేశంలో శ్రీ రేబాల దశరధరామిరెడ్డిగారు మాట్లాడినారట. కాసుకాసే ప్రశ్నలేదని ఖండితంగా చెప్పారని తెలుస్తున్నది. ఆ మీటింగులోనేకాని, తర్వాతకూడా కొందరు మిత్రులతో అదిధంగానే చెప్పారట. గిన్నకాల మొన్న సిండికేట్‌లో చేరినట్లు ముప్పయి నలభైపేరు వ్యతిరేకించి, ఇప్పటు మారడమనేది అసహ్యము అనంభవమని వారు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. దశరధరామిరెడ్డిగారి వైఖరికి సిండికేటీయులు జేజేలు పెప్పుంటినారు.

వేమారెడ్డి వెంకటరెడ్డిగారు మార్పుకు కారుగదా, ఇటువంటి చర్చలు మంతనాలు ఆలోచనలు సిండికేట్‌ను బలహీనంచేస్తాయి కాబట్టి, వీటన్నిటికి కాను వ్యతిరేకినన్నాడు. కొండయ్యగారు సరేసరి!

అంటే గోపాలకృష్ణారెడ్డితోటి మారుబలమువ్వరూసిద్ధపడలేదన్నమాట. గోపాలకృష్ణారెడ్డి ఏకాకిగానే బ్రోయాడన్నమాట. బలంలోటి మారితే బలం; ఏకాకిగా పోయినందువల్ల అక్కడా బలహీనమేకదా అని కొందరి ప్రశ్న. నిజమేమరి! సిండికేట్‌లో చేరడంలో గోపాలకృష్ణారెడ్డి ఎంత తొందరపడ్డాడో, ఇప్పుడు మళ్ళీ ఇండికేట్‌కు పోవడంకూడా అంతే తొందరపడ్డాడని ఇంకొకరన్నారు. అదీ నిజమే! పావం! గోపాలకృష్ణారెడ్డి తాపీగా ఆలోచించుకొని, నిదానంగా నిర్ణయం తీసుకునే వ్యవధినివ్వలేదు కొందరు.

ఒకటిమాత్రం వాస్తవం. ఒకవ్యక్తి ఇమువున్నా, అటుపోయినా ఇంత సంచలనం కలుగవలసిన అవసరంలేదు. పార్టీలు, వర్గాలు లేవలం ఒకరిద్దరు వ్యక్తుల తోనే వుంటవు. గోపాలకృష్ణారెడ్డిగారి విషయంలో అనవసర ప్రాధాన్యత వచ్చిందేమోననిపిస్తుంది.

★ ★ ★

గోపాలకృష్ణారెడ్డి మారినాడనడం నిజమైతే, జిల్లా రాజకీయాలలో దాని పరిణామాలేమిటా అనేప్రశ్న ఒకటిన్నది. మార్పురుమందే వుత్పన్నమైంది యీ ప్రశ్న; మార్పుకుమందే ఒక పురుము పురిమింది యీ ప్రశ్న. ఈ ప్రశ్నకు జవాబు ఇంతలో దొరకదు!

గోపాలకృష్ణారెడ్డిని ముఖ్యమంత్రి సన్నిహితం చేయుటకు శ్రీ అనం సంజీవరెడ్డి ఇంత శ్రమ పడాల్సిన కారణమేమిటా అనేది మాకు అర్థంకాలేదు. ఇందులో రాజకీయాలేమైనా వుంటాయా అనే అనుమానమూ కలుగకపోలేదు. కాని ఇందులో సంజీవరెడ్డిపాత్ర కేవలం ఒక వ్యక్తినిధి పాత్రేనా అనిపిస్తుంది. గోపాలకృష్ణారెడ్డి తనవాడు కావడం ముఖ్యమంత్రి అభీష్టం కాబట్టి, ముఖ్యమంత్రి కోర్కెను సఫలం చేయడం మంచిదనే అభిప్రాయంతో ఇంత శ్రమపడి వుంటాడేమోనని అనుకోవలసి వస్తున్నది. సంజీవరెడ్డి యీనాడు బ్రహ్మానందరెడ్డిగారు గీచిన గీటుదాటని అనుచరుడనే విషయం యీ సందర్భంలో దిగ్మండించకూడదు.

గోపాలకృష్ణారెడ్డి ముఖ్యమంత్రికి నన్ని హితుడైనందువల్ల సంజీవరెడ్డికి నష్టం కదా? జిల్లా రాజకీయాల్లో అనుక్షణం అనేకవిషయాల్లో సంఘర్షణలు రావచ్చుగదా? చంద్రశేఖరరెడ్డి–గోపాలకృష్ణారెడ్డి ఈవిన్నశక్తులమధ్య సంజీవరెడ్డి వివిధంగా సమన్వయం సాధించగలుగుతాడు? ఇటువంటి ప్రశ్నలు పాలెడన్ని వున్నాయి. వీటికి ఒకటే సమాధానం– ఎవరంతట వారు వ్యవహరించే వీలులేదు; అందర్నీ ముఖ్యమంత్రి నడుపుతాడు; అందరికీ వీటో ఒక పదవి చూపుతాడు; అందువల్ల సంఘర్షణకు అవకాశముండదు –ఇదీ ఆ సమాధానం. ఇది వినడానికి బాగానే వున్నది; కాని ముఖ్యమంత్రి ధైర్యం కలిగించుకోలేని, ముఖ్యమంత్రికి అందుబాటు కాని స్థానిక సమస్యలు– విషమాలు ఎన్నోవుంటాయి. వాటిని ఎదుర్కోవలసి వచ్చేది స్థానిక వాయగుడే! అందువల్ల ఘర్షణ తప్పదు, రక్తపాతప్పదు. ఎక్కడవరకో పనిలేదు, లేపు పండాయితీ ఎన్ని కలతోనే ప్రారంభం కాబోతుంది. ఆనం సంజీవరెడ్డిగారి వైఖరిని ఇక్కడనే మేము అవగాహన చేసుకోలేకుండావున్నాము. అయన ధైర్యమేమిటో మరి!

మొత్తం మార్పు విషయంలో ఇంత పట్టుదల చూపిన సంజీవరెడ్డి, చంద్రశేఖర రెడ్డిని ఏమి చేస్తాడో? ఇదికూడా ప్రధానమైన ప్రశ్నే. చంద్రశేఖరరెడ్డిని ద్రోణుడని, గోపాలకృష్ణారెడ్డిని పెద్ద చేసేంత అనోళ్ళు విశ్వవరుడు కాదు సంజీవరెడ్డి. చంద్రశేఖరరెడ్డిలో అనుపానాలేమైనా వుంటే, వాటిని తినివేసుకోవచ్చుననే హామీ ఒక పుభయ మిత్రుని ద్వారా అందినట్లుంది. వాగ్దానాలు, హామీలవటి పవిత్రతలుంటే రోజులు కాకపోయినా, ఈ హామీ వ్యర్థాపోకపోవచ్చునేమో!

ఇంకోవంక ఏదో వ్యతిరేక ప్రయత్నాలు ప్రారంభమైనాయుంటున్నారు. అది ఏ రూపం పొందుతుందో చూడవలసి వుంది. చంద్రశేఖరరెడ్డి – గోపాలకృష్ణారెడ్డి గార్లది పిమ్మటిగా అవుట్ వుంటే స్థానిక వాడుకీయాండాలు లేకపోలేదని అంటారు. మొత్తానికి యీ మార్పు జిల్లారాజకీయాల్లో మలో గందరగోళానికి దారితీయడతప్పదు. ఆ గందరగోళమేమిటో అదేదో ఇప్పుడే చెప్పలేము, చూడాలంతే.

–మా. రా. వ.

TELE FUNKEN

టెలిఫంకన్ బహార్



రూ 175 లు.

ఎక్స్‌ట్రా మంచిదొనమా ఇతర పన్నులు అదనం

2 బ్యాండ్ ట్రాన్సిస్టర్

అధికారముపొందిన వర్తకులు: —

శ్రీనివాస ఎలెక్ట్రోనిక్స్,

2 చెంచురామానాయుడు బిల్డింగ్స్ – నెల్లూరు

నవ్యకళాభారతి

సంగీత, నృత్య కళాశాల, 186 బృందావన్ నెల్లూరు, Estd 1964

శాస్త్రీయ భరతనాట్యం, కర్ణాటక గాత్రం, వీణ, ఫిడేలు, వాద్యసంగీతం శిక్షణ యివ్వబడును. గవర్నమెంటు టి. టి. సి. పరీక్షలకు పంపబడును.

డ్యాన్సు డైరెక్టరు: యం. రాజారావు

శ్రీరామనవమి బ్రహ్మోత్సవములందు భరతనాట్యం, జానపద నృత్యముల ప్రదర్శనము వీర్వాహుచేయుటకు మాతో సంప్రదించండి.

నెల్లూరు మునిసిపాలిటీవారి

ప్రకటన

ఇందువలన యావన్మందికి తెలియజేయడమేమనగా 1969-70 సంవత్సరములో కృష్ణాపట్టంలోద్దు టిబాలోనూ, నరుకూరులోద్దు టిబాలోనూ తయారుచేయబడిన ఎరువును యీ క్రింద వివరింపబడిన ప్రకారములో వాటికి ఎదురుగా బాపబడిన తేదులలో ముందువల్ల వచ్చినవారిచేగాని, లేక వారిచే అధికారము పొందినవారిచేగాని ఎమ్మార్వోగారు చెందేయబడును. పాటదారులు లాయి 1-కి రూ. 10 లు ధరావతు చెల్లించి పాటలో వాల్గొని పలయును. ఏమము వర్తకులు వగైరాలు మునిసిపల్ ఆఫీసు వద్దనేటి కాలములో తెలుసుకొనవచ్చును.

ఎరువుల వివరములు	ఏలుచేయు స్థలము	వేలుచేయు తేది
1. కృష్ణాపట్టంలోద్దు టిబాలోని ఎరువులు (147 బాస్తు)	కృష్ణాపట్టంలోద్దు ఎరువుల టిబాపద్ద	6-5-70 తేది ఉ. 9 గం. నుండి
2. నరుకూరులోద్దు టిబాలోని ఎరువులు (107 బాస్తు)	నరుకూరులోద్దు ఎరువుల టిబాపద్ద	7-5-70 తేది ఉ. 9 గం. నుండి

–ఎం వి రషీద్, సెక్రటరీ.

వివాహమునకు-ముందు-వెనుక పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మీ ఆరోగ్యము పాడైనట్లయితే మీ ఆరోగ్యమును తిరిగి పొందండి. మీ ఆరోగ్యము పాడైనట్లయితే మీ ఆరోగ్యమును తిరిగి పొందండి. మీ ఆరోగ్యము పాడైనట్లయితే మీ ఆరోగ్యమును తిరిగి

టి. టి క్రిష్ణమాచారి అండ్ కో వారి
"TANTEX"
అనియన్ను, డ్రాయర్లు
మే 5-వ తేదివరకు కొన్నవారికి
3-8 ఒక అస్వాల్ పేనా
6-8 ఒక ఆల్ గోల్డ్ అస్వాల్ పేనా
రు. 50 లకు కొన్నవారికి ఒక ఫ్లాస్కు
రు. 100 లకు కొన్నవారికి
వెస్టుకోటు అలారం బ్రైపిసు
ఉచితం
నెల్లూరులోని విద్యుత్సౌకర్యం:-
మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్డు – నెల్లూరు

Nellore Municipality

Tender Notice

Sealed Tenders are invited in the prescribed form and manner, to reach the Secretary, Nellore Municipality by 4-00 p. m. on 11-5-70 for supply of one new lorry. Intending tenderers should pay an earnest money deposit of Rs. 1000 into the Municipal Treasury, Nellore on or before 8-5-70 and attach the receipt as obtained to the tender. Tender Schedule with conditions can be had from the Municipal Office Nellore on payment of Rs 5 in to the Municipal Treasury, Nellore on or before 8-5-70 Tenders received will be opened on 11-5-70 at 4-30 p m in the presence of the tenderers present.

—M A. RASHEED.
Secretary

కెజవాడ

ప్రి॥ మి॥ ము॥ కోర్టులో

O. S No. 568 of 1969

వాదించిన —వాది.
న్యాయము చిలకలూరిపేట —ప్రతివాది.

ఈ కేసు వాది ప్రతివాదితో అమికుదుర్చుకొన్న విడాకులను రద్దుచేయమనుకొనుటకై సెక్షన్ 2 (ii) నుండి (iv) వరకు మిస్ట్ మ్యారేజ్ అక్ట్ మున్సింయ్యాచేత అక్ట్ 1939 క్రింద కోరుచు కేసు నమోదులు వ్యతివాదికి సందేశం ఆంధ్రపత్రిక కాలమానమున చేయబడే కోర్టువారు ఈ ప్రకటన చేయుటకు ఉత్తర్వులు జారీచేసినారు. కేసు తదుపరి 9-7-70 తేది పగలు 11 గంటలకు వ్రతివాది హాజరుకాకున్న ప్రతివాది పరోక్షమున ఎక్పార్టీగా ఉత్తర్వులు చేయబడి కేసు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలుపబడుచున్నది.

—వి. కృష్ణమూర్తి, అడ్వకేటు.

జిమిాకారైతు
సంవత్సరం చందా రు. 10-00
6 మాసములకు రు. 5-00
ప్రతి ప్రతి రు. 0-30
పనిముట్లు
-కావెూర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగారి
రంగనాయకులపేట - నెల్లూరు.

నెల్లూరు భూసార పరిక్షాకేంద్రం

-రైతుల పాటించదగు సలహాలు

(ఎంతోకాలంనుండి ఎదురు చూస్తుండిన భూసార పరీక్షాకేంద్రం నెల్లూరులో నెలకొల్పబడి పనిప్రారంభించింది. ఐ. ఆర్. కాలేజి నదీతీరం, ఇరిగేషన్ ఆఫీసు ప్రక్కభవనంలో ప్రస్తుతం ఇది పని చేస్తున్నది. నెల్లూరు రైతాంగం దీనిని పూర్తిగా వినియోగించుకొని లాభపడాలి. పరిక్షకు పంపే మట్టి నమూనాలను ఏ విధంగా తీయాలి మున్నగు వానిని వ్యాసాన్ని దిగువ ఇస్తున్నాము. —సం.)

మానవుని ఆహారం ఎట్లా అవసరమో అట్లానే చెట్లుచేమలకు కూడా ఆహారమవసరము. మొక్కలు ఆరోగ్యముగా పెరుగుటకు 16 రకములైన పోషక పదార్థముల అవసరము. కాగా వీటిల్లింటిలో నత్రజని, ఫాస్వరము, పొటాషు ప్రధానమైనవి. సంవత్సరముల తరబడి పండించటంచే పైరులు భూమినుండి పోషకపదార్థములను తినికొని క్రమముగా భూమిని నిస్సారము చేసివేయును. ఉదాహరణకు 2000 పౌనుల దిగుబడినిచ్చు వరిపైరు ఒక ఎకరములో 30 పౌనుల నత్రజని, 20 పౌనుల ఫాస్వరము, 60 పౌనుల పొటాషును తినికొనును. అట్లానే వివిధపైరులు వివిధ మోతాదులలో భూమినుండి పోషక పదార్థములను లాగివేయుచున్నవి.

భూమిలో నత్రజని, ఫాస్వరము, పొటాషు సరియైన పాళ్ళలో లేనియెడల పంట మంచి ఫలితమునియ్యదు. ప్రైవదార్థములు ప్రతియొక్కటి పంటకు తగువిధముగ సమాయవమను. కాబట్టి అందులో ఏవొక్కటి లోపించినను దిగిలిన వి సాధారణ్యముగ ఎక్కువ ఫలితము నియ్యలేవు. పరీక్ష చేయకున్న భూమిలో పైరుకు కావలసిన ఆహారము ఏది కొరతైనది తెలియను. అధికమంటకు కావలసిన నత్రజని ఫాస్వరము, పొటాషు మొదలగునవి ఏది ఎంతెంత మోతాదు అందించవలసినదికూడా తెలియను. ఇది రైతుకు ముందుగ తెలియ నప్పుడు ఈ ము లో కావలసినదానికన్న అధికముగానో, లేదా అతిస్వల్పముగానో ఎరువువేయుట జరుగును. రసాయనిక ఎరువులపై రైతు ఖర్చుచేయు ప్రతియొక్క రూపాయకు అధికలాభము, తిద్వారా పైరుకు అందించు ప్రతియొక్క పౌను ఆహారమునుండి అత్యధిక ప్రతిఫలము పొందాలంటే పైరుకు ఏయెరువు ఎంతెంత మోతాదులో భూమినుండి పోషక పదార్థములను లాగివేయుచున్నది రైతు తప్పక తెలినికొనవలసియున్నది. ఈ సమస్యకు శాస్త్రీయమైన సమాధానమును భూసార పరీక్షా కేంద్రమునుండి ఉచితముగ పొందవచ్చును.

మట్టి నమూనాలను ఎట్లా తీసిపంపాలి?

సరియైన పరీక్ష ఫలితమునును పొందుటకు మట్టినమూనాలను సరియైన పద్ధతిలో తీయుట్ట కూలఅవసరము. పొలము (1) సమతలముగా లేకుండ మిట్టపల్లములుగా నున్నప్పుడు (2) పలుబోట్ల పలురకములు పంటలను పలుయిుతులలో పండించు చున్నప్పుడు (3) పంట పెరుగుదల అనేక దోష్ట లేకుగానున్నప్పుడు పొలమును మట్టి నమూనాలను తీయనిమిత్తము చెక్కేదు భాగములుగ విభజించవలయును. భూమి పుపరితలముపై ఒక అంగుళముమేరకు దిదిన వ్రేళ్ళు, ఆకు, అలములు లేకుండా తుప్పుపరలి నాగటికాలు పోకుని మూరు (9 అంగుళములు) లోతుమట్టిని తీయవలయును. గున్నపార (Spade)గాని, కావ (Khurpi) గాని ఉపయోగించినప్పుడు 'V' ఆకారములో గుంటచేసి మట్టినితియి వలయును. ఈవిధముని పది చంత్రెండు బోట్లనుండి తీసినమట్టిని శుభ్రమైన గుడ్డ లేక కాగితములోగాని తీసికొని మట్టిని బాగుగా చేతితో కలిసెట్టి ఒకచోట కుప్పగా చేయవలయును. తరువాత నాలుగు సమ భాగములుచేసి, ఎదురుబొదురుగానున్న రెండుభాగములనుతీసి, బాగాకలిపి మరల తొగుచేసి నాలుగుభాగముల చేయవల యును. ప్రైవిధముగ రిగి భాగములు చేయుట తెలిసిన తరువాత రెండు భాగములు

ఎన్. ఎం జిలాని
సామిల్ కెమిస్టు
నెల్లూరు భూసార పరిక్షాకేంద్రం

గ్రాము మట్టివచ్చునట్లు చేయవలయును. ఈమట్టిని నీడలో బాగుగా ఆరబెట్టినతరువాత ముమారు 8 అంగుళముల వెడల్పు, 9 అంగుళముల పొడవుకలిగిన శుభ్రమైన గుడ్డసంచిలో నింపవలయును. ఈ మట్టి సంచిలో సమాచారపత్రము (Information sheet) ఒకటి నింపవలయును. అపత్రయములో రైతు, గ్రామము, జిల్లా ఇల్లాపేరు, సర్వేనెంబరు, మెట్టా లేక పల్లమా, నీటివనరు (Irrigation Source), నేలవాలు (slope) సంవత్సరములో నవరుహామిలో వివిధ ఋతువులలో పండించు పంటలు, వేసిన ఎరువుల వాటి పరిమాణములు, ప్రస్తుతము పెట్టువలసిన పైరు, దానిరకము, నుంచుగుపారుదల (Drainage) భూమిలోవల జలమట్టము (water table) భూస్వభావము (Soil Texture) అనగా తేలికనేల, లేక మధ్యస్థపునేల, లేక బరువునేల, నేలరంగు, బయటివ్యక్తుల పునికి, మట్టి నమూనా తీసిన తేది మొదలగు వివరములను పేర్కొనవలయును.

మట్టి నమూనాలను తీయునపుడు మరియొకవిషయమును గుర్తుంచుకొనవలయును. (1) యిదివరలో రసాయనపు ఎరువులు వేసిన బాలను, (2) పాకగట్టు (గనుములు) (3) చిత్తడినేలలు, (4) పంపోట్టు (బీరుపెంపు) నిలువవుంచినబోటు, (5) పెద్దపెద్ద దగ్గరనుండి మట్టినమూనాలను తీయరాదు. మట్టినంచులను రసాయనపు ఎరువులు, బూడిద, చిరాడు ఎరువులు మొదలగువానికో కలుపవసియరాదు. బాగ తీయరాదు. ఎరువులున్న నంచులనుగాని, ఎరువులుపాతిన నంచులనుగాని యీ మట్టి పుంచుటకు ఉపయోగించరాదు..

పైన విశదపరచిన పైనములో మట్టి నమూనాలను భూసార పరీక్షాకేంద్రము, జవహర్లాల్ నెహ్రూకాలేజ్, నెల్లూరు-3 కు పంపినట్లయిన ప్రయోగశాలలో రసాయనిక పరిశీలకులు తగుశ్రద్ధ, జాగ్రత్తలతో మట్టినపరీక్షచేసి ఫలితములను, దానిని పైన పేర్కొన్న రసాయనపు ఎరువులను వివిధముగ, వినోదాయిలో చేయవలసిన పద్ధతి తెలియునేయగలరు. అంతియేగాక ఆమ్లపుభూములు, అమ్లముగల భూములు (Acid Soils) ఎంతవరకు నమస్యలుగల భూములను బాగుచేయుటకు ప్రక్రియలను గురించి సలహాలు ఇవ్వబడును.

పొలపృష్ఠభాగములలోను నువ్వు, వారిజ, బర్రాయి, పెసలాయి, మినుమిడి మొదలయిన తోటను పెంచినలలిబపుడు నవరిపూర్ణి యయిన మూమారు 4 అడుగుల లోతల్పి, 6 అడుగుల పొడవుగల నంబవవమైన గోయి (Profile pit) ని తీయవలయును. దానినుండి ప్రతియొక్క అడుగునకు ఒక్కటి బాబున వైనుండి క్రిందవరకు వరుసగా మట్టి నమూనాలను మూమారు ఒక కిలో గ్రాములను చొప్పునను మట్టినంచులలో తీసి దాని పైన చెప్పబడిన సమాచార పత్రము తో ఆ వివరములను పరీక్ష కేంద్రమునకు పంపవలయును.

నీటి నమూనాలు తీయుట

అధికోత్పత్తికి భూసార పరీక్ష మట్టి అవసరమో, అట్లనే సేద్యపునీటి పరీక్ష కూడా ముఖ్యము. సేద్యపునీటియందు కలిగిన లవణముల పరిమాణము ఎక్కువగా నుండినట్లయిన మొక్కలకు హాని నంభవమున్నది. కాబట్టి అట్టి నీటిపారుదల వల్ల పైర్లకు నష్టము కలుగకుండు టకుగాను ముందు జాగ్రత్తగ సేద్యపునీటిని పరీక్షకుపంపి తగిన సలహాను పొందుట మంచిది. నీటివనరులయిన బావులు, బావి, పిల్లరుపాయింటు, నది, కాలువలనుండి 24 ఔన్సులబాటిల్ శుభ్రమయిన సీసాలో నీటినమూనా తీయవలయును నదిలోగాని కాలువలోగాని ప్రవహించునీటినే నమూనాగా తీయవలయునేగాని, నింకడయున్న నీటిని తీయరాదు. సీసాను ముంచు నపుడు నీటితో మూడునాలుగుసార్లు బాగుగాకడిగి, వీలయ్యినంత వరకు శుభ్రముచేయవలయును. తరువాత సీసాలోనికి నిండుగా నీటిని పట్టుకొని శుభ్రముచేయబడిన మూతనుగాని, కార్కునుగాని గట్టిగ మెట్టవలయును. సీసాపై రైతు పేరునామా, నీటివనరుపేరు, పొరువల చేయబడే పైరు నమూనాతీసిన తేదిని తెలియజేయు లేబులును అంటించవలయును.

నెల్లూరుజిల్లాలోని ప్రతి రైతు తమ పొలమునుండి, సేద్యపు నీటివనరులనుండి నమూనాలను పైనుదహరించిన రీతిలో తీసి భూసార పరీక్షాకేంద్రమునకు పంపియేయే పైరునకెంత ఎరువులు వేయవలసినది, చెరుపూయములకు ప్రక్రియలు, సేద్యపు నీటి నాణ్యతను గురించి ఉచితముగా సలహాను పొంది అధికాహారోత్పత్తికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాము.

లోకవృత్తం

(ఇవ మేతి రాజు)

రక్షణవర్య, ఈ లోగుట్టు రాజ్యాధినేత లైన పెరుమాళ్ళ రాజు.

ఇంతకూ భద్రంగా దిగివచ్చిన వ్యోమగాములు ప్రపంచమంతా అపేవంగా అభినందించినది. వారి క్షేమాన్ని కాంక్షిస్తూ లోకమంతా పీఠమై ప్రార్థించింది. దైవానికి ఈ మొర వినిపించింది.

దైవమికి లేక దైవకార్యం చేసేవారు యాత్రికుల స్థయిర్యాన్ని, కంట్రోల్ కార్యసాధన చేసిన వ్యక్తినిధుల చాకచక్యాన్ని ప్రశంసిస్తారు.

ఎట్టకేలకేనేమి ముగ్గురికి పునర్జన్మ లభించింది. మనశాంతం కలిగింది. మన అందోళన తగ్గింది.

• • •

ప్రపంచాన్ని ఇప్పటంతకీర్తిమాత్రలు ఆకర్షిస్తున్నవి. ఒకవ్యక్తి చిత్రాలు ఆకర్షించేవి. ఇంటిలో ఎన్నివగనుది అమెరికన్ చిత్రము, స్వాంది మి హా చి ట్ర ం, రష్యా చిత్రము. కణవవది భారతం చెంతిది. నమాజాన్ని కూలబోళ్ళతో పోలించింది. నూత్న సాహసికవ్యవస్థకై పూనుకున్నది. దినికంతటికి కర్త, ధర్త అనదగినవాడు, ధీరపురుషుడు వెనీల్.

ఒక కొత్తరకం పార్టిని, కొత్త ఒక రాజ్యాన్ని చూసిన సృష్టించాము. మీకి అనుకూలంగా, వ్యతిరేకంగా ఎంత గ్రంథ వళి ప్రత్యక్షమైందో చెప్పలేము.

చెక్ వ్యవహారాలంతరం రష్యా కబ్జా చేసిన తదుపరాక్రమం పశ్చిమజర్మనీ, పశ్చిమ యూరప్ మంత్రులను కలిసి రాయబారాలో

చేసిన అన్నయ్య అలెగ్జాండర్ కన్నా బగత్‌సింగ్! మునుపేశంలో భగత్‌సింగ్ ఖ్యాతంతో వ్యక్తిగత హింసావాదం ఒక రాజకీయశక్తిగా లోపించి, ఇటు గాంధి యుగంలోకి ప్రవేశించినట్లుగానే, రష్యాలో పెద్ద రి ష ం అలెగ్జాండర్‌తో అంతమై పోయింది. ఇటం ప్రేమా విప్లవమనే వెనీల్ వంథాను అనుసరించారు.

వెనీల్ భృమిలో విప్లవం ఒక కళ. అ విధంగానే అయన దానిని అమలు జరిపినాడు.

అయిన ఒక తత్వవేత్త. దర్శనం కలిగి వీరుడు. స్వంతవిద్దులలేరు. ప ం డి తు ల ప్రజాసేవకే అంకితమై పార్టి కార్యకర్తలనే తన సంతానంగా భావించి సవ్వితామంగా కృషిచేసాడు. వెనీల్ సహాధర్మచారిణి నదాం క్రుప్‌స్కాయా మన కస్తూరిమాత వంటిది.

మన గాంధికి ఈ వెనీల్ మహాశయుని కి వెను చోలికలున్నవి. ఉభయులు గొప్పవారు, అపూర్వమైన వ్యక్తిత్వమును వారి ప్రవర్శించినవారు. సంసారులు, నరశిన్వభావులు, విప్లవకారులు.

చివరకు సమాజం ఎటువంటిదిగా వుండవలెనో అంశంలో ఇద్దరికీ వికాి ప్రాయమే. సర్వోదయం వారి ఆశయం. కాని ఆ గమ్యాన్ని చేరడానికి వారవలం బించిన మార్గాలుశేరు.

చిత్తశుద్ధితో ఒకరు అహింసను, మరొకరు హింసను అవలంబించారు. హింస హార్ మధ్యంలో తప్పదని వెనీల్ భావించారు.

వెనీల్ శతజయంతి దేశమంతటా జరుగుతున్న ఈ సమయంలో చారిత్రకంగా వెనీల్ స్థాపించిన పార్టీ-రాజ్యాల ప్రధాన లెట్టిపై గంభీరంగా అధ్యయనం చేయడం అవసరం.

ఒక హేచ్యరికం: వెనినిస్టులను చట్టి వెనీల్ మీద మన అభిప్రాయాలను చెప్పుకోవాము. వెనీల్ చరిత్రను పరిశీలించి ఆయన చారిత్రక ప్రాముఖ్యాన్ని పరిగణించవలెను.

• • •

వెనీల్ అనంతర రష్యా నిర్మాత. రష్యా తదుపరి వేరే రష్యాలో సమానంగా వ్యవహరించాడు సమస్యగా పరిణమించింది జర్మనీ. అ సీమను ద్వి తీ య ప్రపంచ సంగ్రామ విజేతలు రెండుగా చీల్చినారు. పశ్చిమజర్మని నాయకుడు ఇటీవల తూర్పు జర్మని నాయకుణ్ణి కలిసినాడు. ఈ కల యికకు రష్యా ప్రోత్సాహం ఎక్కువగా వుంటుని సంగతి బగ్గమిదిగును. అంత మాత్రాన పశ్చిమజర్మని చాన్సలర్ స్థితిగతు లను మరువరాదు.

పశ్చిమజర్మని నాయకుడు తూర్పు జర్మనీలో తన సమానన్యాయనితో చేతి చేసుకున్న విజయ, అమెరికా పర్యటనకు వెళ్ళినాడు. అక్కడ అంతర్యంగా చర్చ లైన విషయ, అమెరికా సేవంను పశ్చిమ జర్మని నుండి పశ్చిమ యూరప్ నుండి తరలించవద్దని విజ్ఞప్తిచేశాడు. ఆ సేనల వ్యయం అమెరికా ఒక్కటే భరించడం సాధ్యంగాకుండే, ఇతర సీమలు కొంత భర్చును భరించవచ్చును గాని సేనలను తరలించడం కూడదని చెప్పినాడు.

రాజకీయాలు వివాహంతెలిసినవారైనా బంధాలో మాట్లాడరాదు. వెనీల్ బంధు వేరుండా శాంతివచనం ఎవ్వరూ వల్కలేదు. పరస్పరం వైరంగల రాజ్యాలతో మాట్లాడే అప్పుడు జాగ్రత్తగా వ్యవహరిస్తారు. తమ స్థానాలన్ని పదిలంచేసుకుని – ఆ ఆధారంపై సంప్రదిస్తారు.

కొత్త పశ్చిమజర్మని నాయకుడు తూర్పు జర్మనీలో తన సమానన్యాయనితో చేతి చేసుకున్న విజయ, అమెరికా రాజ్యాం పుర్యటనిచ్చి, యూరప్‌లో ఒకవిధమైన, స్థిరమైన శాంతివాతావరణం విస్తరిస్తుందా?

సమాధానం ఇప్పటికిలా చెప్పలేం వుంటుంది?

ఈ వ్యాసంలో సమాధానం పొందాలని చదివినట్లయిన శ్రద్ధతో మనం గమనిస్తూ వుండవలెను.

- విద్యానగర్‌లో 'కాలేజి అఫ్ హెల్త్ సైన్సెస్'-క్రమంగా వెడికల్ కాలేజి
- బుచ్చిసమితి సాహిత్యసారభం
- కంపసముద్రం హైస్కూలు భవనం-ఆర్. ఎల్. రెడ్డి 10 వేల విరాళం
- కావలి వైస్‌ఛేర్మెన సభ్యత్వం రద్దు-17 తేది మీటింగుకు కోర్టు స్టే
- దొరవారిసత్రం ఆరోగ్యకేంద్రం-కోట విద్యుత్సరోత్సవాలు

వాకాడు వుత్సవాలు

పదిహేడు సంస్థల పండగ 2 తేది నిరాడంబరంగా జరిగింది. తిరుపతి చేవ స్థానాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎం. చంద్రమౌళిరెడ్డి, తిరుపతి విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యుడు శ్రీ ఎం. బలరామరెడ్డి, గూడూరు ఎ. ఎస్. పి. శ్రీ సదాశివలాల్, ఆయన సతీమణి శ్రీమతి ప్రమీల, ఐ. ఎ. ఎస్. ట్రెయినింగులోవున్న శ్రీ మహాపాత్రో ప్రభృతులు ఈవండగలో పాల్గొన్నారు. చిత్రకళాదర్శకుడు అంతర్జాతీయ గుర్తింపుపొందిన నెల్లూరీయుడు శ్రీ వి. వి. ఎస్. శర్మ సన్మానింపబడినారు.

ఈ సందర్భంలో సంస్థల వ్యవహార్త శ్రీ జనార్దనరెడ్డి ఒక అభ్యుదయ కార్యక్రమాన్ని ప్రకటించారు- వచ్చే సంవత్సరం విద్యానగర్‌లో కాలేజి అఫ్ హెల్త్ సైన్సెస్ ప్రారంభించనున్నామని, మేనేజ్ డాక్టరు కె. ఎల్. రావు ఆ పథకానికి సారథ్యం వహిస్తారని చెప్పారు. బి. ఎస్సీ (పబ్లిక్ హెల్త్), బి. ఎస్సీ (నర్సింగ్) కోర్సులు, ఆ పిమ్మట ఎం. పీ., బి. ఎస్. ప్రారంభించగలమని శ్రీ జనార్దనరెడ్డి చెప్పడించారు. ఈ కోర్సులు మన యూనివర్సిటీ పాఠ్యాంశంలో ఎక్కడాలేవు.

పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి అతిథులకు హార్దికమైన స్వాగతం చెప్తూ, చంద్రమౌళిరెడ్డిగారు యీ సంస్థలను పర్యవేక్షణ ఆనందదాయకమన్నారు.

చంద్రమౌళిరెడ్డిగారు మాట్లాడుతూ- ఈ సంస్థలను చూచిన తర్వాత నాకు ఏమి వస్తువులున్నవని తెలిసినప్పుడు, నిజంగానే ఆశ్చర్యం కలిగింది. సేవా 18 సంస్థలకు వ్యవహార్తను. సంవత్సరానికి మా సంస్థలకు 5 కోట్ల రూపాయల ఆదాయం. అయినా ఇలాంటి పర్యవేక్షణలో మా సంస్థలు లేవనడానికి సిగ్గుపడవలసిందిలేదు. వైద్యవులు విషయంలోనైతేనేమి, ఉద్యోగాల విషయంలో నైతేనేమి వాకాడు విద్యార్థులకు వ్యాధాన్యతివ్వగలనని హామీ ఇస్తున్నాను- అన్నారు శ్రీ చంద్రమౌళిరెడ్డి. శ్రీ బలరామరెడ్డి ప్రసంగిస్తూ యీ సంస్థలకు ట్రెయిడా శ్రీ బాలకృష్ణారెడ్డి; ఆర్కిటెక్టు, ఆర్గనైజరు శ్రీ జనార్దనరెడ్డి - వీరిద్దరిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అన్నారు. వాకాడు సంస్థలు చేసిన విద్యాదానం భూజ వనాన్ని కాంచిందన్నారు శ్రీ వి.వి.ఎస్. శర్మ.

శ్రీ బాలకృష్ణారెడ్డి యీ సంవత్సరం అమా సంస్థలోని నుత్తమ విద్యార్థికి గౌరవ పురస్సరంగా బహుమతి నంద జేశారు.

ఐచ్ఛి ఉగాది వుత్సవాలు

వనమహోత్సవాలు, హరిజనదినోత్సవాలు, కుటుంబనియంత్రణాల వంటి యాంత్రిక కార్యక్రమాలతో కాలక్షేపం చేసే సమితులు; వాటికి కాస్త దూరమై, సాహిత్య పరిమళాన్ని విరజిమ్మి, నవీన మార్గంలో పయనించడమనేది లాంఛనంగా అభినందించదగిన విషయంకాదు; హృదయపూర్వకంగా ప్రశంసించవలసిన విషయం. అందులో శ్రీ దొడ్డ లక్ష్మినరసారెడ్డిగారి వంటి వ్యక్తిలో సాహిత్యాభిలాషవంటి సౌకుమార్యమైన వస్తువున్నదని తెలిసినప్పుడు, నిజంగానే ఆశ్చర్యం కలిగింది. అందువల్లనే వార్తకు ముందు లక్ష్మినరసారెడ్డిగారిని, వి. ఫి. ఓ. శ్రీ అంజనేయులను, సృజనాత్మక కార్యశీలి అయిన ఎన్. ఇ. ఓ. శ్రీ రామమూర్తి ప్రభృతులందరిని అభినందిస్తున్నాము.

సమితివారి ఈ ఉగాది సాహిత్య కార్యక్రమానికి శ్రీ వెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు. సాహిత్య మండపం నిరాడంబరంగానే అయినా కళాత్మకంగా అలంకృతమైంది. అగరువత్తుల సుమధుర పరిమళం సభా వాతావరణాన్ని పరవశంచేసింది. వందాంగ ప్రవణం, పుటపర్తివారి శివతాండవ కావ్యగానం, నాటికప్రదర్శనం, హరికథా కాలక్షేపం- ఆ పొద్దికాలం సరస్వతీదేవి చిరుగజ్జెలతో అక్కడ నృత్యంచేసిందా అనిపించింది.

పుటపర్తి నారాయణాచార్యులు, మువ్వురు బాలికలు, కె. వి. రమణారెడ్డి, గ్రిద్దలూరు గోపాలరావు, డాక్టరు పి. సీతారామరావు, సబ్‌రిజిస్ట్రార్ ఎస్. వి. రంగారావు గార్లలు రావించబడి సన్మానింపబడినారు. డాక్టరు సీతారామరావుగారి 'దేవి - దేవీదం' సైక్లోస్టయిల్ గ్రంథాన్ని శ్రీ రంగారావు ఆవిష్కరించారు. శ్రీ ఎం. మల్లికార్జునరావు అందరికీ వందనాలు చెప్పారు- బుచ్చినమితి ఈ ఉన్నతిని ఎల్లకాలం నిల్పుకోవాలని ఈ దివ్యరి అభిలాష.

కంపసముద్రం హైస్కూలు

కంపసముద్రమనేది ఉదయగిరి కాలా కాలో వెలుగుచూచిన ఒక పెద్దగ్రామం. రాజకీయంగా చైతన్యంగల గ్రామం. దారిదొంగ శేషప్పనాయుడు గ్రామస్థుల వమ్మిడంతో కూడిన కృషివల్ల, శ్రీ కేదార్ల లక్ష్మినరసారెడ్డిగారి దాక్షిణ్యంవల్ల, బిల్డ్ వరిష్ఠత్తు అనుగ్రహంవల్ల హైస్కూలు మాత్రం వచ్చింది. ఈ వూళ్ళో హైస్కూలుపెడితే, ఎప్పుడైనా తాను వెయ్యిరూపాయలు విరాళమివ్వగలనని ఉదయగిరి శాసనసభ్యుడుగా వున్నతస్థితికి వచ్చిన గవర్నరు డాక్టరు వెజవాడ గోపాలరెడ్డిగారు వాగ్దానం చేసివుండినారట; వారు ఆ వెయ్యిరూపాయలు పంపారు. హైరుకు ఎరువుపోసే ప్రతి రైతుకూ పరిచితుడైన శ్రీ ఎర్రపల్లి గోవిందు తెల్లవారి కంపసముద్రమట; ఆయనా విరాళమిచ్చినట్లున్నారు. స్కూలుకు పెద్ద దాతయైన లక్ష్మినరసారెడ్డిగారి పేరు పెట్టి, ఉ. వ. గ్రామము సంపాదించి, నూత్న భవనానికి మొన్న 11 తేది మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డిగారిచేత శంకుస్థాపన చేయించుకున్నారు.

ఈ సందర్భంలో పెద్ద సభే జరిగింది. నాలుగైదు వేల మంది ప్రజలు హాజరయ్యారు. ఛైర్మెన చంద్రశేఖరరెడ్డి, దాత లక్ష్మినరసారెడ్డి ప్రభృతులందరూ వచ్చారు. రెండు వర్గాలుగల వుత్సవంతో, జేజేలతో నాయకులను ఊరేగించారు గ్రామస్థులు. సౌమ్యుడైన సమితి అధ్యక్షుడు శ్రీ వెంచు రామయ్య అందరికీ స్వాగతంచెప్పారు. హైస్కూలుకమిటీ ప్రెసిడెంటు శ్రీ మల్లు నారాయణరెడ్డి తమకష్టమీ దోహదమిచ్చిన ప్రతివొక్కరికి, ముఖ్యంగా దాత లక్ష్మినరసారెడ్డిగారికి ధన్యవాదములు చెప్పారు; బోర్డును ప్రసాదించమని అభ్యర్థించారు.

ఛైర్మెన చంద్రశేఖరరెడ్డిగారు వేసవి సెలవుల అనంతరం స్కూలు కొత్త భవనంలో ప్రారంభంకావాలనిహెచ్చరించారు. అంతే నిర్మాణాన్నిత్వరితగతినపూర్తిచేయవలసిందిగా కోరారన్నమాట. మంత్రిగారు కంపసముద్రం ఇంతకాలం దరిద్రం అనుభవించవలసిన అవసరమిచ్చారు. లక్ష్మినరసారెడ్డిగారు క్షణకు జరిగిన అపూర్వ సన్మానానికి హర్షాతిరేకాన్ని వెలిబుచ్చారు. భవన నిర్మాణంలో తననహాయ సహకారాలందగలవన్నారు.

పట్టాల ప్రదానం, గృహనిర్మాణ గ్రాంటుల పంపకంకూడా జరిగాయి.

* * *

కంపసముద్రం తర్వాత మత్తలూరులో హైస్కూలు భవనానికి మంత్రి సంజీవరెడ్డి ప్రమోత్సవం జరిపారు. ఛైర్మెన శ్రీ చంద్రశేఖరరెడ్డి వి. సి. నగర్ హరిజన కాలనీకి ప్రారంభోత్సవంజరిపారు. ఇక్కడ 30 మంది హరిజనులకు స్థలాలుఇచ్చారట. ఇండ్లు కట్టుకోడానికి నూరేసిరూపాయలు కూడా ఇచ్చారు. ఒక మంచినీళ్ళబావి నిరర్థకంగానైతం కల్పించబడింది- నామకరణమూ జరిగింది. ఇక కాలనీ అవతరించవలసి వున్నదేమో!

కావలివార్తలు

దావాలు - 'స్టే'లు

కావలి మునిసిపల్ ఛైర్మెను శ్రీ పర్కా సత్యనారాయణగుప్త వరుసగా మూడు కౌన్సిల్ మీటింగులకు హాజరుకానందున వారు సభ్యత్వాన్ని కోల్పోయినట్లు కైఫియతిగారు నోటీసు జారీచేయడమే కాక యీ నెల 17 తేది కౌన్సిల్ మీటింగు మినిట్సులో ఆ అంశమును చేర్చడం, ఈళ్ళో అనవసర అలజడికి కారణమైంది. ఇటీవల ఛైర్మెను-ఛైర్మెనుల మనస్సులు బలియకపోవడంచేత ఛైర్మెనుగారే అవని జేయించారని కొందరన్నారు. ఛైర్మెను లాయరు కావడమేకాక లీగల్ అడ్వైజరు కూడా తనుకాని వుంచారుగదా, కాబట్టి అది సక్రమంగానే వుండవచ్చునని కొందరన్నారు.

ఛైర్మెన సత్యనారాయణగుప్త కావలి సబ్‌కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అందులో మున్సిపల్ కైఫియతిలో చర్యచట్టవిరుద్ధమని, 17 తేది జరుగు కౌన్సిల్ మీటింగును నిలువుదల చేయవలసిందని కోరబడింది. వెంటనే కోర్టువారు 17 తేది మీటింగుకును కుండా 'స్టే' ఉత్తర్వు జారీచేయడమే కాకుండా, ప్రతి సమావేశానికి హాజరును ఇచ్చి సమావేశము జరుపవలసినట్లు ఉత్తర్వు చేశారు. దాంతో 17 తేది మీటింగు పిచ్చెత్తిపోయింది.

* * *

గతసంవత్సరం కాబోలు కావలి 'విశ్వశాంతి' పత్రికలో 'దావల్లో తింకుషీట్లు గల్లరుు'-అని ప్రకటించిన వ్యాసము మునిసిపాల్టికి పరువునష్టం కలిగించిందని పత్రికాధిపతిమీద మున్సిపాల్టీవారు కావలి ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో క్రిమినల్ కేసు దాఖలుచేశారు. కోర్టువారు విచారించి అభ్యంతరణ పరువునష్టం కల్గించవని తీర్పుచెప్పి మొన్న జనవరిలో త్రోసి వేశారు. ఇప్పుడు పత్రికాధిపతి పంతొరు రామయ్య తనమీద అనవసరంగా కేసు దాఖలుచేసి నష్టం కలిగించినందుకు రు. 1300 లు నష్టపరిహారం కట్టియివ్వమని సిందసి, చేర్మెను రామమూర్తిగారికి, సెక్రటరీగారికి లాయరు నోటీసు యిచ్చాడు. ఖర్చులకు మున్సిపాల్టీ బజాబుదారి కావున ఛైర్మెను బజాబుహాదా పంపారట. ఇది ఎట్లా పరిణమిస్తుందో చూద్దాం. -బి.వి.

—కొరవ 8 వ పేజీలో

వారం.... వారం

(8 వ పేజీ కొరవ)

ఇంతకంటే, ఇంకొకటని చేయగూడదా! ఇప్పటి పెత్తందార్లు సరియైనవారు కారపోతే, వారిని దింపడానికి ఆంధ్రులు, తెలంగాణావారు కలిసి కృషిచేయరాదా?

అసలిదంతాకాదు, కొన్ని కారణాల వలన ఆంధ్రులకు, తెలంగాణావారికీ ఏకరాష్ట్రంలో పొసగదనుకుంటే, ఉభయులు కలిసి ఎందుకు పొసగదో తెల్చుకుని, మంచితనంగా వేరైపోరాదా?

తెలంగాణా ఉద్యమంలోని కొత్త మలుపులో ఇన్నిప్రశ్నలు ఇమిడివున్నవి.

ఇంతకంటే ఒరటి నిజం. కారణం ఏదైనాసరి, ఆంధ్ర ఆఫీసర్లలో అరంభమై ఆంధ్రులందర్నీ ద్వేషించే భావం పెద్దలనుంచి పిన్నలవరకు ప్రాకింది. ఏకరాష్ట్రంలో ఉభయులపొసగదభావాన్ని పలుకుబడిగలవారనేకులు తెలంగాణాలో బలపరుస్తున్నారు.

ప్రత్యేక తెలంగాణా వాయిదుల గొంతులను వికాంధ్రగొంతిక చెరుగుచుదురు. వీరి గొంతులను వారెరుగుదురు. ఒరతానులో పేలికలే ఇవన్నీ. ప్రత్యేకభావం ఎట్లాఅనిందిందో పరిశోధనచేస్తే ఇప్పుడు తేలేదేమీ లేదు.

రాష్ట్రం ఒకటిగాని, రెండుగాని, అది విభజన ఒక విధానం ప్రకారం జరగవలె. ఈ రకట్టుబాటుకు వికాంధ్ర పక్షీయులు, తెలంగాణా ప్రత్యేకరాష్ట్ర పక్షీయులు, ఒడంబడితే, మున్ముందు ఈనమస్య ఎట్లా పరిష్కారమైనా కాధలేదు.

తెలంగాణా అందోళన ప్రథమంలో, ద్వితీయార్ధాయంలో కన్పరచిన వికృతాకారం అణగింది. ఉద్యమం చిలిందిహుడా. మళ్ళీ అవుద్యమాన్ని చౌర్జన్యరాహిత్యంగానూ, అహింసాపూరితంగా నడిపించవచ్చునని నాయకులు చూస్తున్నారు.

ఇది శ్వసించి చానానుపవరమంచే ఒక సమాధానం పెద్ద ల సమక్షంలో పనరడం మంచిది.

* * *

ఇదిమన్నాడా మండల భవలు 15 మొదలు 30 శాతంవరకు తగ్గేట్లు కేంద్ర ప్రభుత్వం చర్యకు దిగినది.

* * *

రాష్ట్ర పతి ఒకాదేశమయంలో స్వంత విజ్ఞానము పువయోగించి బడ్జెట్టిని ఆమూలాలో చేవచ్చునని ఒక గొప్పలో అన్నారు.

ప్రకటన

నెల్లూరుజిల్లా, కోవూరు తా॥ అల్లూరు గ్రామములో వేంచేయుయుండు శ్రీ సిద్ధేశ్వర స్వామివారి దేవస్థానమునకు సంబంధించిన యిర్ధ నిదేశములు స్థాన నెం. 19 నుండి 35 వరకు, న. నెం. 501 లోగలవాటిని 1-3-70 తేది నుండియు 10 గుంజలకు అల్లూరు గ్రామంలో నుండు స్థాన్లనుపట్టి, నెల్లూరు అసిస్టెంటు కలెక్టరుగారి సమక్షమున వేలంపాటద్వారా బహిరంగముగా వేలంవేయబడును. వాటివలసినవారు ముందుగా స్థాను 1-కి రూ. 100 లు వరకు చెల్లించి పాటకొనవలయును. పాట ముంకు నవరు దేవస్థానమువద్ద తెలుసుకొనవలయును.

ఎ. యల్. నరసింహయ్య.
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

అనితా ఇండస్ట్రీస్
ట్రంకురోడ్డు నెల్లూరు

పై పర్మ్ 17-4-70 తేదిన విభార్త్ అయి, శ్రీ కె. వి. రావు, గారు పార్టనర్‌గా రాజమన్నారు పై పర్మ్ వ్యాగస్వామ్యంనుండి వైదొలగినారు.

సి. వి. సుబ్బయ్య.
మేనేజింగ్ పార్టనరు.

అస్తిమీద ప్రకటన

అత్యకూరు కాంచారామంగుపల్లె మజరా బిలదలమడ్డి గ్రామకావురస్థుడు వొప్పకొలు కన్నేపల్లి ఓబులరాయుడు అయిన మొదటి భార్య మహారుడైన నేను బతుకు అస్తి పంచభమునకు నెల్లూరు అడిషనల్ జిల్లా జడ్జి కోర్టులో O. S. 3/67 యీ దావా తెబ్బనందుకు నవరు దావాలో కొంత అస్తి మీదమాత్రం నాకు 1/4 భాగమునకు మిగి ఇప్పునందుకు, దక్కిన అస్తిలోనూ నాకు 1/4 భాగము రావలసియున్నదని నేను అంధ్రప్రదేశ్ హైకోర్టులో అపీలు దాఖలు చేసియున్ననూ అది పెండింగులోనున్నది. నా తండ్రి కీలుబొమ్మ అస్తిని కాజేయడానికి అతని బతికిలక్రయ పరాధీనము చేయుటకు ప్రయత్నించుచున్న విషయము తెలియవల్ల నందున అందరికి నూచిక్షుపరాదినిమిత్తం పేపర్ పబ్లికేషన్ ద్వారా దావాగామను ఇస్తు గించవలెనని చూపుచున్నందుకు ఇమ్మడూ మూ తెలియజేయడమైనది. ఎవరికైనా మానపోలు కాకిష్టంగాని పానుగోలుగాని చేసుకోరాదని హెచ్చరించడమైనది.

—కొమ్మరాల కన్నేపల్లి ఓబులరాయు



కుశలగాలు

లోకలిష్టే

దేవాలయాలు-రక్షాలు రోడ్లు వి. ఆర్. కాలేజి ఎలక్షన్లు లెనిన్ శత జయంతులు

త్యాగరాజు వగైరా వాగ్గేయకారులు మావాళ్లు అనుకోవడంతప్ప శర్కాటక శాస్త్రీయ సంగీతానికి ఆంధ్ర దేశంలో పుట్టగతులేకుండాపోతూ, తమిళదేశంలో ఆదరణ ఎక్కువై వెల్లువగా ప్రవహిస్తూ-మనకున్న కొద్దిమంది సంగీత విద్వాంసులు బాలమురళి, చినమౌలాగారులు క్రమంగా మద్రాసు ప్రాంతంలో మకాం పెట్టేస్తున్న ఈరోజుల్లో నెల్లూర్లో సంగీత కచ్చేరీలు ఎక్కువకావడం శుభ పరిణామమే.

మూలపేట శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలపేర ఈ యేడు గొప్ప సంగీత-నృత్య కార్యక్రమాలే ఏర్పాటు చేయబడ్డాయి. బాలచందర్‌గారి వీణాకచ్చేరీ, చినమౌలాగారి వాయిస్వరం, అయ్యలాల కృష్ణాగారి గాత్రకచ్చేరీ, కృష్ణ ప్రియ (వి.ఎన్.కె. రంగారావు) నృత్యం, ఈరోజు మంగళ శోభ భరతనాట్యం- ఇవ్వన్నీ క్రిక్కిరిసిన సంగీత కార్యక్రమాలే ఏర్పాటుచేయబడ్డాయి. బసకాకచ్చేరీలోనూతన్న ప్యూర్ శాస్త్రీయ సంగీతాన్ని వినవాళ్లు భరించే స్థితిలోలేరేమోనని అనుకోవల్సివుంది. లేకుండే చినమౌలాగార్ని సినిమాపాట పాడించమని అభ్యర్థించివుండరు. ఇహపోతే మేము గోపాలస్వామి దేవాలయంవద్ద స్టేజి ఏర్పాటుకు శాశ్వతనిర్మాణమొకటి అనువుగాలమైనది చేయించే ప్రయత్నం జరగడం అవసరం. బాలచందర్‌గారి వీణకచ్చేరీకి ప్రత్యేకమైన మైక్ సౌకర్యం కావాలని ముందుగా అడిగిన తెలియజేసినప్పుడు అవిధాటు చేయించివుంటే బాగుండేది. ఏమైనా దేవాలయప్రాంగణంలో వున్నంతలో మంచి కార్యక్రమాలే ఏర్పాటుచేసినందుకు అభినందిద్దాం.

బోడేదేవాలయం, దాని అస్తిపాస్తులు, భూములలగములు, సాంస్కృతిక విలసనాది కార్యకలాపాలకు వాటి వినియోగం-వగైరా విషయాలపై చర్చించుకోవల్సింది- చాలావుంది. ముఖ్యంగా మన జిల్లాలో పెద్దదేవాలయాలైన బిరా వేణుగోపాలస్వామి, బుచ్చి కోదండరామస్వామి, రంగనాయకులపేట, గండవరం, నెల్లూరి దేవాలయాల అస్తిపాస్తులు, ఆదాయం వినియోగాలపై వ్రాయాల్సింది చాలావుంది. మరోసారి చర్చించుకొందాం.

* * *

కొత్తగా కార్మికనాయక పదవి బాధ్యతను సైన చేసుకుని, తన వునికిని నిరూపించుకోడానికై కొంతకాలంగా మున్సిపల్ కార్మిక సమస్యలకు లోడుగా ఈ రిక్షాల వుద్యమాన్నికూడా చేపట్టినవాడైన శ్రీపతి రిక్షా-కాంగ్రెస్ ఎర్వీ కృష్ణారెడ్డిగారు ఇప్పుడు సరికొత్త సమస్యను లేవనెత్తి అధికార నాయకత్వంక్రింద నెల్లూరుబానులో రిక్షాలనమ్మి జరిపిస్తున్నారు. దినం నానా ఇబ్బందుల పాలవుతున్నారు.

దాదాపు 11 వందల రిక్షాలు బాకా వున్నాయి నెల్లూరు బానులో; రిక్షా కార్మికులు 2 వేలకుపైగా వున్నారు. ఈ వారం రోజులుగా పిల్లల అతిగతి పిముబిగానీ, వారులు ఎంత ఇబ్బందిపడ్తున్నారో అనిగానీ, ముఖ్యంగా రైళ్ళలో వెచ్చి వెడ్డింగుంతో దిగే ప్రయాణికులు ఎంత అవస్థ పడ్తున్నారో అనిగానీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

ఎర్వీగారి కొత్తకరుకు కార్మిక సంఘ నాయకత్వం క్రింద రోజుకిత్తిన పస్నలేమిటయ్యా అంటే- దాదాపు ఆన్ని ఆంధ్రదేశపు నగరాల్లోను 'డబుల్ లోడ్' రిక్షాలుండగా మాక్కూడా మన నెల్లూర్లోనే ఈ పాత నాసి రకం సింగిల్‌లోడ్ రిక్షాలు యింకావెందుకు కొనసాగాలనేది మొదటిప్రశ్న.

ఇప్పట్లో నెల్లూరు రోడ్లు డబుల్ రిక్షాలకు తగివున్నవనేనా? ఈ మహా గతకుల్లో సింగిల్‌లోడ్ రిక్షాలనే నడపలేక రిక్షాకార్మికులంకు మెక్కిలిరిగిపోతూ నానా

—కొరవ 4 వ పేజీలో

పల్లెలు

(7 వ పేజీకొరవ)

చెప్పులు జత బహూకరణ

దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకోసం సుప్రీంకోర్టువరకూ హోరాహోరీగా పోరాడి విజయం పొందిన శ్రీ పి. సుబ్బరామరెడ్డి, మొన్న 13 వేది జిల్లా ఆరోగ్యాధికారి శ్రీ డాక్టరు అర్జునరావుగారిచే ప్రారంభోత్సవం జరిపించుకున్నారు. ఈవిషయంలో విజయం పొందేవరకు కాళ్ళకు చెప్పులు తొడుక్కోనని శపథంచేశాడట సుబ్బరామరెడ్డి. ఈ ప్రారంభోత్సవ సందర్భంలో సుబ్బరామరెడ్డికి మంచి చెప్పులు జత బహూకరించబడిందట. సమితి అధ్యక్షుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డి, గూడూరు పాపులర్ డాక్టరు శ్రీ సి. రాధాకృష్ణారెడ్డి, శ్రీ ఎ. సి. రంగాచారి, డాక్టరు కుప్పయ్య చెట్టి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ బుల్లి రామ నాయుడు వందన సమర్పణం చేశారు.

కోట కార్యక్రమాలు

కోట సమితిలోని నెల్లిపూడి మార్చి 31 వేది విద్యుద్దీపాంతో ధగధగమన్నది. సూపరిండెంటింగ్ ఇంజనీరు శ్రీ వై.ఎస్.కె. కృష్ణమూర్తి ప్రసాదోత్సవం జరిపారు. శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు సభకు అధ్యక్షతవహించారు. కృష్ణమూర్తిగారు కొన్ని అంకెలు వివరించి విద్యుత్ సౌకర్యం విషయంలో మనం ఎక్కడవుండేది తెలుసుకొనే అవకాశంకల్పించారు. నెల్లూరు జిల్లాలో 25 శాతం గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్గించి; జిల్లాలో 9300 వ్యవసాయ కనెక్షన్లు. 44,000 ఇండ్ల కనెక్షన్లు వున్నాయి. అయితే రాష్ట్ర అవసరాలతో పోలిస్తే ఇది చాలాతక్కువ. విద్యుచ్ఛక్తివల్ల రాష్ట్రంలో 30కోట్లు రాబడివస్తే, అందులో నెల్లూరుజిల్లానుండి వచ్చేది కోటిరూపాయలుమాత్రమే; ఇదీ తక్కువే!-ఇవి ఎస్.ఇ. గారిచ్చిన వివరాలు. ఎస్. ఇ. గారు కొంగా కొంత, చంద్రశేఖరపురం గ్రామ విద్యుద్దీపాలనుకూడా వెలిగించారు.

డి. ఇ. శ్రీ శ్యామసుందరరావ్ పాంద్ర పేటలో విద్యుత్ప్రసారోత్సవం చేశారు.

సమితి ప్రెసిడెంటు శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి నెల్లూరు విద్యుత్‌కార్యనిపాలన తీరుతెన్నులను ప్రశంసిస్తూ మాట్లాడారు.

2 వేది రాత్రికూడా శ్రీ వీరరాఘవయ్యగారు కోటనమితిలోని వెల్లనిరి, ఈశ్వరవాడ విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరిపారు. మొత్తానికి కోటసమితి వర్ధిగా దూసుకుపోతున్నది.

పొట్టెంపాడు విద్యుత్తు

దొట్టెంపాడుంచి ఎర్రబల్లిపాళెం, ఇంద్లో ఈగం మొత్తం ఇది చెప్పుకోగిన గ్రామం. వల్లకీలమోతంచే, రబ్బువానన గుణాలించేదన్నమాట. ఇక ఆగ్రామంలో ఈగలు బాస్తి. దేశం ఎంతమునుకు పోయినా, ఈ సంపన్న గ్రామంమాత్రం మునుకణిపెట్టుకుంది. ఎట్లనో రోడ్డు దాగు చేసికొన్నారు; ఇప్పుడు విద్యుత్తు వేసుకున్నారు; నాగరిక ప్రపంచంలో చేరారు. ప్రెసిడెంటు, మోపూరు రాయిరెడ్డిగారిని కంగారుపెట్టి చేద్దామా?

పొదలకూరు టెలిఫోను

మొన్నొకరోజు కారుచెడిపోయి పొదలకూరులో చిక్కుపడిపోయాను ఈరజయిశ. గంట రాత్రియినిమిది. నెల్లూరుకు టెలిఫోన్ చేద్దామనుకున్నాను. ఎవరో ఇద్దరు వర్తకులకు ఫోన్‌లువున్నాయన్నారు. ఒకటోటురు ఫోన్-మాది రెండురోజులనుంది బాగలేదు, పొమ్మన్నాడు. ఇంకోఅయనవద్దరకుపోతే అయన ఫోన్ స్టాపీను చారిమాపిందాడు. సిపోనేమయ్యా అంటే, నాది చెడిపోయింది పొమ్మన్నాడు. అంతా వుత్తదే. ఇద్దరివి బాగున్నాయి. అరిగిపోతాయనుకున్నారో, అనవసరమంటున శ్రమ ఎందుకనుకున్నారో, పాపం! మనవాళ్ల సహకార భావం ఏవిధంగావున్నదో గమనించండి!

తర్వాత పోస్టాపీసుకు పోయ్యాను. ఆ పోస్టుమాస్టరెవరో శ్రమతీసుకునే మంచి వ్యక్తిగావున్నాడు. అరగంటకుపైగా ప్రయత్నించాడు; నెల్లూరునుండి జవాబుంచేనా? పొదలకూరులోకూడా ఒక చిన్న ఎక్చేంజి వున్నదట. దానినుంచికూడా జవాబులేదు. వల్లెటూరుకు ప్రొద్దుపోయినతర్వాత ఫోన్లతో పనేముందిలే అనుకొని తలంపు విరిగిందుకొని పోయారేమో! నేనుపోయిన ఒకనిమిషంముందే నెల్లూరులో హుట్టాడినట్లు పోస్టుమాస్టరు చెప్పాడు. ఇట్లావున్నాయి మన టెలిఫోన్లు! పొదలకూరు ఫోనేకాదు, ప్రతి వూరు ఫోనూఇంతే. టెలిఫోనాఖ సమర్థతను పెంచకుండా, విస్తరించుకుంటూపోవడం శుద్ధ దండగ! వీస్. టి. ఐ. బి.గారో లేక ఇంజనీరింగ్ విభాగమో జిల్లాలోని టెలిఫోన్ల విషయం కాస్త శ్రద్ధగాచూడడం అవసరం.

—నూ. వి.

సంక్షిప్త వార్తలు

వెంకటగిరి జి. వ. హైస్కూలు వార్షికోత్సవంలో ముగ్గురు మంత్రులు పాల్గొనడం విశేషం- హోంమంత్రి శ్రీ బిలగం వెంగళరావు అధ్యక్షత వహించి బహుమతులు పంచారు, చెంచురామానాయుడుగారు గాంధీజీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు, సంజీవరెడ్డిగారు వుపన్యసించారు. స్కూలు కమిటీ ప్రెసిడెంటు, ఎం. ఎల్. సి. శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి స్వాగతం పలుకగా, హెడ్మాస్టరు శ్రీ ఎం. రామిరెడ్డి రిపోర్టు చదివారు.

* * *

10 వేది మంత్రి శ్రీ అనం సంజీవరెడ్డి గారు పిలు మూచుకొని తన నియోజక వర్గంలోని రెండు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వెనుబర్తిలో, తన సతీమణి అహల్యాదేవి స్మృతిచిహ్నంగా శ్రీ వి. సుబ్బయ్య చౌదరి వదినేలరూపాయలతో నిర్మించియిచ్చిన ప్రాథమిక పశువైద్యశాల భవనానికి ప్రారంభోత్సవం జరిపారు; కాంకూల్ గ్రామ విద్యుద్దీపాలను వెలిగించారు.

ఈ కార్యక్రమాల్లో జి. వ. చేర్మెన్ చంద్రశేఖరరెడ్డి; మాపటంపారు, రాపూరు సమితిరాజులు కాకాణి రమణారెడ్డి, ఎం. అవినాశాయణరెడ్డిప్రభృతులుపాల్గొన్నారు.

* * *

ముదివర్తిపాళెం ఉ. వ. హైస్కూలు హెడ్మాస్టరు, సామాన్యుడు కాన్యజనులుగా ప్రేమగారవాలు పొందిన శ్రీ పాముల వెంకటనారాయణ గత 28 వేది హృద్రోగంతో హఠాత్తుగామరణించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి మరణానికి విలపిస్తూ శిక్కాగించారు.

జనవాణి

(2వ పేజీ కొరవ)

చూస్తుంటే- విశిష్టవ్యక్తులేనివారు మహేంద్రమణి వుపయోగించుకొని పుష్కలంగా సిరి పారించుకొని పండించుకొంటున్నా- చూస్తూ చూరుకొనాలి.

అధికారులపాత్రం తప్పించుకొని అర్థాకారంగా అయినా 15-5-70 వరకు సహాత్రం ఇస్తారు సీమని.

నుందునుందు యివ్వడలదు కొవ్వ విస్తీర్ణం- పూర్తిగా పండగలదనుకొన్న విస్తీర్ణంసుమాత్రం మిషింగులో వ్యత్యాసం చేసుకొనడం తర్వాత ఎట్టి ప్రలోభములకు లోనుగాకుండా ఒక్క ఎకరాకూడా సీరు రాసీయక చేసికొనటం- రైతుల కసినవిధి.

రేబాల —వరణి.

★

పట్టభద్రులస్థానం ప్రచారధోరణులు

వై. సి. రంగారెడ్డిగారు యీ ప్రాంతవు ఉపాధ్యాయ పట్టభద్రులను ఓటర్లను కలుసుకొన్నప్పుడు వారి ప్రచారధోరణి చాలమందిని విస్మయ చకితులను గావించినది. వై. సి. రంగారెడ్డిగారు, ఎం. ఎల్. సి. గా వుంది వారుచేసిన దేమిటో యిక ముందు చేయనున్న దేమిటో వివరింపక వ్యక్తిగత దూషణలలో, అపవాదులతో ప్రచారము సాగించుట ఈ ప్రాంతీయులందరికి జుగుప్స కలిగించినది. జనార్దన రెడ్డిగారు ప్రత్యక్షముగా ఉదయగిరి తాలూకావాసులకు తెలియకపోయినా వారి పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులేమి, వారి సంస్థలలో విద్య నభ్యసించువున్న విద్యార్థులేమి, వారి గుణగణాలంగురించి, ఉపాధ్యాయులయిన వారు చూపు ఆదరాభిమానాలగురించి, విద్యార్థులయిన వారు మాపు ప్రేమ వాత్సల్యముల గురించి చెప్పమాటులే ప్రత్యక్ష నిదర్శనాలు. వై. సి. రంగారెడ్డిగారు వారి తదితర మిత్రులు సభ్యతను పాటించి ప్రచారము సాగించుటలో విఫలులై, అబాండాలకు, అసత్యాల ప్రచారాలకు పూనుకొని గోబెల్సును మించిపోవుటలో తమ శక్తి యుక్తులు వినియోగించుచున్నారు. అట్టి ప్రచారాన్ని విరమించి హుందాతనముతో ప్రచారము సాగిస్తారని, ఉపాధ్యాయ పట్టభద్రులం ఆశిస్తున్నాము.

ఉదయగిరి ఒక ఓటరు

పంచాంగం

ముహూర్తములు

ఏప్రిల్ 26, 29, 30; మే 1 తేదులు పెళ్ళిముహూర్తములు.

భరణీకార్తె

ఏప్రిల్ 27 వేది సాయంత్రం 5-02 గంటలకు భరణికార్తె ప్రవేశం.

వీధిపెలు తిథులు

25	శని	బహళ	సా 6-20 గం. వ
26	ఆది	పంచమి	సా 4-32 గం. వ
27	సోమ	చవ్తి	మ 2-22 గం. వ
28	మంగళ	పవ్తమి	ము 11-50 గం. వ.
29	బుధ	అష్టమి	ఉ 9-24 గం. వ
30	గురు	నవమి	ఉ 6-48 గం. వ
		దశమి	రె 4-11 గం. వ

మే తిథి

1 శుక్ర దివాదశి రా 1-15 గం. వ

నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

ఇండిపెండెంటు

నెల్లూరు ఎ. సి. వర్గములో నెం. 63, 64 (R.S. Nos. 544-546) లోని గం రెండుస్థానాలు, ఒక్కింటి 33 1/3 అంకణములు, అమ్మబడును. వివరములకు:-

యస్. గాధాకృష్ణయ్య,
హోల్‌నెం. 9-25-15,
ఆదాలపేట - కావలి.

గమనిక

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా భరణములో అనగా నవధారకంలోలో భాగస్వామిగాయుండి యుండిన సోమిశెట్టి అమ్మయ్య అనువాడు తనభాగమును 31-3-70 తేదీతో విరమించుకొని, నవరు భరణములో అతనికి రావలసినసొమ్ము వగైరా లెక్కలుచూచుకుని పరిష్కరించుకొనిపోయినారు. అతనికి మా భరణమునకు ఇక ఏలాటి సంబంధములులేవు. కావున అతనికి మా భరణము పేరిట ఇతరులు ఎవరైనను అప్పులువగైరా లిచ్చిన ఇతర బాధ్యతలు జరిపినను అవి వెల్లనేరవనిన్ని అట్టివాటితో మాకేలాంటి సంబంధములేదనిన్ని అధికార భరణమునకు ఎంతమాత్రము బద్ధగించవనిన్ని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

— సోమిశెట్టి కామయ్య,
" చినకామయ్య
పార్టనర్స్, నవధారక హాల్,
చిన్నబజారు - నెల్లూరు

నెల్లూరు మునిసిపాలిటీ
Rc. B2-2896/70
టెండరు నోటీసు

1970-71 సంవత్సరానికి నెల్లూరు మునిసిపాలిటీ సంబంధించిన ప్రింటింగు మరియు డైరీంగు పనులు చేయుటకునాను సీలు వేసుబడిన టెండర్లు నెల్లూరు మునిసిపల్ కార్యాలయారాబేత 12-5-70 తేది సాయంత్రము 4 గంటలు క్రమము 4 గం. లోపుగా స్వీకరింపబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు సాయంత్రము 4-30 గం. టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు పెట్టువారిచేత రూ. 100 లు టెండరు డిపాజిట్టు మునిసిపల్ ఖాతాలో చెల్లించి సదరు రశీదును టెండరుకు జతపరచి పంపవలెను. టెండరుపారము రు. 2-06 లు రుసుము చెల్లించి పొందవచ్చును. టెండరుపారము నందలేని టెండర్లు స్వీకరింపబడవు. దిగుత వివరములు ఆఫీసు పనిదినములలో ఎంత తెలుసుకొనవచ్చును.

చైర్మన్.

నెల్లూరు మునిసిపాలిటీ.

నెల్లూరు మునిసిపాలిటీ
Rc. B2-2895/70
టెండరు నోటీసు

1970-71 సంవత్సరానికి నెల్లూరు మునిసిపల్ ఇంగ్రీజింగ్ ఖాతాకు అవసరమైన వివిధములు సరఫరాచేయుటకు నెల్లూరు మునిసిపల్ చైర్మన్‌గారిచే సీలుచేయబడిన టెండర్లు 12-5-70 తేది సాయంత్రము 4 గంటలలోగా స్వీకరింపబడును. పడ్డిన టెండర్లు అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరుపారం రు. 2-06 మునిసిపల్ ఖాతాలో చెల్లించి టెండరు షెడ్యూలును పొందవచ్చును. నిర్ణీతకాలములోపల, సరాసరిలోదాని టెండర్లు ఆమోదింపబడవు. టెండరు ధరలు రూ. 100 లు మునిసిపల్ ఖాతాలో చెల్లించి సవరణ పనిసీమను టెండరులో ఎవరవచ్చును. టెండరు షరతులు ఆఫీసు పనిదినములలో తెలుసుకొనవచ్చును.

చైర్మన్.

నెల్లూరు మునిసిపాలిటీ.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)